



# విజయభాను


విశాఖపట్నం, ఆదివారం 13-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 332 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## బెదిరింపులకు పాల్పడితే
# విధ్వంసం చూస్తారు



### భారత్ స్వరం పెద్దది.. సహాయం చేస్తుంది

వాషింగ్టన్: క్షిపణుల ప్రయోగంతో ప్రపంచ దేశాలకు తలనొప్పిగా మారిన ఉత్తరకొరియా విషయంలో చర్యలు తీసుకునేందుకు భారత్ సహాయం తీసుకోవాల్సిందిగా యూఎస్ పసిఫిక్ కమాండ్ అడ్మిరల్ హ్యారీ హ్యారిస్ సూచించారు. భారతదేశ స్వరం పెద్దది. ఉ.కొరియా సమస్యను అర్థం చేసుకుని అమెరికాకు భారత్ సహాయం చేస్తుంది అని హ్యారిస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇప్పటికే ఉ.కొరియా అమెరికా సమీపంలో గువామ్ ద్వీపంపై క్షిపణి దాడి చేస్తామని హెచ్చరించింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగాలకు ఉ.కొరియా భారీ మూల్యం తరువాయి 2లో

## గీతంను అంతర్జాతీయ స్థాయిలో
# నిలపడమే లక్ష్యం

- గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి
- ఘనంగా గీతం'వర్సిటి 37వ వ్యవస్థాపక దినోత్సవం
- నోబెల్ గ్రహీత డాక్టర్ టకాకి కజిత ప్రసంగంతో యువత ఉత్తేజం



సాగర్‌నగర్: దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా కీర్తి ప్రతిష్ఠలు సాధించిన గీతం విశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అత్యంత వైభవంగా ప్రముఖుల సమక్షంలో నిర్వహించింది. విశ్వవిద్యాలయంలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ లో గల డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు ఆడిటోరియంలో జరిగిన ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున విద్యార్థులు, అధ్యాపకులు, నగర ప్రముఖులు తరలివచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, టోక్యో విశ్వవిద్యాలయం కాస్మిక్ రే రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ టకాకి కజిత కు గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి గీతం ఫౌండేషన్ అవార్డుతో పాటు 10 లక్షల రూపాయల అవార్డు మొత్తాన్ని అందజేశారు. అనంతరం డాక్టర్ టకాకి కజిత విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగం శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను గూర్చి ఆలోచింపజేసింది. భౌతిక శాస్త్రంలో జరుగుతున్న పరిశోధనలను, వివిధ గ్రహాలపై పదార్థ విజ్ఞానం విషయంలో జరుగుతున్న అధ్యయనాలను ఆయన ఆసక్తికరంగా వివరించారు.

గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి మాట్లాడుతూ బోధన, పరిశోధనల ద్వారా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత ను గీతం ఫౌండేషన్ అవార్డుతో సత్కరించటం గీతం కు లభించిన గౌరవంగా ఆయన అభిప్రాయపడ్డారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులలో స్వదేశీ భావనను పెంచటానికి గాంధీ మార్గం తరువాయి 2లో

# జగన్ అబద్ధం ఆడడు.. ఏం చెప్తే అదే చేస్తాడు

- అబద్దాలతో మళ్లీ చంద్రబాబు మోసం చేస్తారు..
- ధర్మం, న్యాయంవైపు నిలబడండి..
- నాలుగో రోజు రోడ్ షో లో వైఎస్ జగన్



నంద్యాల: రుణమాఫీ పేరుతో చంద్రబాబు రైతులను మోసం చేశారని, రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్న ఆయన మాటలు ఏమయ్యాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు మిర్చి పంటను కూడా నడిరోడ్డుపై తగలబెట్టే పరిస్థితి ఏర్పడిందని, చివరకు డ్వాక్రా అక్కాచెల్లెమ్మలను కూడా చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల తరువాయి 2లో

## చిన్నారుల మరణానికి కారణమదే...



పాట్నా: గోరఖ్‌పూర్ ట్రాజిడీ 63 మంది పిల్లల్ని పొట్టనపెట్టుకోవడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. జపాన్ మెదడువాడు వ్యాధి ఇప్పటికీ ప్రభుత్వానికి ఓ సవాలుగానే ఉన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. అయితే దీనికి పరిష్కారం కూడా కనుగొన్నామని ఆయన చెప్పారు. 1978 నుంచి ఈ వ్యాధి ఉందని, నార్త్ ఉత్తరప్రదేశ్‌లోని శిశువులు ఈ వ్యాధి బారిన పడుతున్నారంటే తరువాయి 2లో



## ఎన్డీయేలోకి నితీశ్‌కు ఆహ్వానం

దిల్లీ: అధికార ఎన్డీయే కూటమిలో చేరాల్సిందిగా బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఆహ్వానించారు. ఈ విషయాన్ని అమిత్‌షా తన ట్విటర్‌తో వెల్లడించారు. సీఎం నితీశ్ అమిత్‌షా ను కలిసినపుడు ఎన్డీయేలో చేరాల్సిందిగా ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై జేడీయూ ఆలోచనలో పడింది. ఆగస్టు 19న పట్నాలో ఆ పార్టీ జాతీయ కార్య వర్గ సమావేశం తర్వాత ఎన్డీయేలో చేరికపై ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని జేడీయూ సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిపై జేడీయూ నేత ఒకరు మాట్లాడుతూ.. బిహార్ ప్రభుత్వంలో భాజపా, తరువాయి 2లో

## సెప్టెంబర్ 1న
## గుజరాత్‌లో సత్యాగ్రహ దీక్ష

దిల్లీ: ఈ నెల 27న పట్నాలో ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ భాజపాకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భాజపాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సైతం సెప్టెంబర్ 1న గుజరాత్‌లో సత్యాగ్రహ ర్యాలీని చేపట్టేందుకు సిద్ధమైంది. గిరిజనులపై దాడులను నిరసిస్తూ చేపట్టనున్న ఈ ర్యాలీ కోసం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ ఏడాది చివర్లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోఈ ర్యాలీ ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది. ఈ నిరసనకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నేతృత్వం వహించనున్నారని సమాచారం.

ఈ మహా నిరసనలో పాల్గొనాల్సిందిగా అన్నీ తరువాయి 2లో

## చైనా సరిహద్దులో భారీగా భారత సైన్యం




దిల్లీ: సిక్కిం సరిహద్దులోని డోక్లామ్ వివాదం నేపథ్యంలో భారత్-చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ విషయమై చైనా పలుమార్లు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. ఈ హెచ్చరికలకు సమాధానం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు తరువాయి 2లో






### టేకిట్ ఈజీ



మా పశువులకు ఆధార్ కార్డ్ వచ్చేసింది...
ఇంక రావల్సింది నాకే !!

## నెలాఖరులోగా విశాఖపట్నం
# ఎయిర్‌పోర్ట్ లాంజి నిర్మాణం

- పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: విశాఖపట్నం విమానాశ్రయం ఆవరణలో సుమారు రు. 33 లక్షల వ్యయంతో అదనంగా నిర్మిస్తున్న విమానాశ్రయం లాంజి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం విమానాశ్రయ లాంజి నిర్మాణ పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి విశ్రాంతి గది, సందర్శకుల గది విర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. బేసిక్ స్ట్రక్చర్ తరువాయి 2లో

# టీమ్ వర్క్ ద్వారానే నూతన అన్వేషణలు సాధ్యం

## గీతం వ్యవస్థాపక దినోత్సవంలో నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత





విశాఖపట్నం : శాస్త్ర విజ్ఞాన రంగంలో నూతన అన్వేషణలను, కొత్త విషయాలను కనుగొనాలంటే అది టీమ్ వర్క్‌గా పరస్పర చర్చల ద్వారా పూర్తి స్థాయి అవగాహనతో చేపట్టాలని, తన విషయంలో ఇది నిరూపితమైందని ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత పేర్కొన్నారు. గీతంవిశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవానికి హాజరై గీతం ఫౌండేషన్ అవార్డు 2017ను గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి చేతులు మీదుగా స్వీకరించిన ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. తనకు నోబెల్ బహుమతి రావడం వెనక జరిగిన కృషిని టోక్యోలోని భూగర్భంలో నిర్మించిన సూపర్ కమియో కాండే పరిశోధనా కేంద్రంలో జరిగిన పరిశోధనా వివరాలను ఆయన తెలియజేశారు. తన అధ్యయనాలను అత్యంత క్లిష్ట పరిస్థితులలో సైతం తట్టుకుని నిలుస్తూ కొనసాగించానని ముఖ్యంగా దాదాపు వంద మంది పరిశోధకులు పరస్పర అవగాహనతో, సమన్వయంతో పని చేయటం నూతన అన్వేషణలకు ఎంతగా మదనం జరగాలో తెలియజేస్తుందన్నారు. న్యూట్రినోలపై అన్వేషణలో నూతన విషయాలను గుర్తించడానికి తాను దాదాపు 12 సంవత్సరాల పాటు సహచరులతో కలసి ఎక్కువ సమయం భూగర్భంలో నిర్మితమైన పరిశోధనా కేంద్రంలో గడిపినట్లు పేర్కొన్నారు. భౌతిక శాస్త్రంలో తమ పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ముఖ్యంగా విశ్వాన్ని అర్థం చేసుకోవడానికి తమ అధ్యయనాలు ఉపకరిస్తాయని ఆయన వివరించారు. యువ పరిశోధకులు ఈ అధ్యయనాలను అన్ని దేశాలలోనూ స్ఫూర్తివంతంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి వ్యవస్థాపక దినోత్సవంలో నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత కు గీతం ఫౌండేషన్ అవార్డుతో పాటు 10 లక్షల రూపాయల అవార్డు మొత్తాన్ని అందజేశారు. అత్యుత్తమ సేవలు అందించిన బోధన, బోధనేతర సిబ్బందికి అవార్డులను అందజేశారు. ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్తలలో డాక్టర్ టకాకి కజిత ఒకరని డాక్టర్ మూర్తి పేర్కొన్నారు. యువత ఆయన నుంచి స్ఫూర్తిని పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, ప్రొఫెసర్ పి.వి.శివపుల్లయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

# గీతంను అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం

( మొదటి పేజీ తరువాయి )



ద్వారా కృషి చేస్తున్నామన్నారు. వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు స్వయంశక్తిపై పూర్తి భారతీయ ఆత్మతో అభివృద్ధి చెందాలన్నది గాంధి మహాత్ముని భావన అని ఆయన పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదం కంటే స్వదేశీ నినాదమే సరియైనదిగా ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. యువతరం స్వదేశీ భావనను అర్థం చేసుకుని అనుసరించాలని పిలుపునిచ్చారు. శాస్త్ర విజ్ఞానంలో పరిశోధనల ద్వారా భారతదేశానికి నోబెల్ బహుమతులను యువత అందించటం ద్వారా దేశ భక్తిని చాటుకోవాలన్నారు.

వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ 37 సంవత్సరాల గీతం విశ్వవిద్యాలయం రాష్ట్రంలో, దేశంలో తనదైన విశిష్ట ముద్రను ఉన్నత విద్యారంగంపై నిలిపిందని పేర్కొన్నారు. రానున్న కాలంలో సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో సంయుక్త పరిశోధనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి గడచిన సంవత్సరాలలో 5 వేల 340 పరిశోధనా పత్రాలను వెలువరించామని మరింత నాణ్యతతో వీటిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకు వెళ్లాలన్నది తమ లక్ష్యమన్నారు. గీతం విశ్వవిద్యాలయం మూడు ప్రాంగణాలలో ఐటి ఆధారంగా ఈ-గవర్నెన్స్‌ను అమలు చేయడం, టెలి ఎడ్యుకేషన్, 10 పరిశోధనా కేంద్రాలను ఉన్నతంగా తీర్చిదిద్దటం చేస్తామని పేర్కొన్నారు. గీతం లో వృత్తి విద్యలు అభ్యసించే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పారిశ్రామిక శిక్షణ పొందే విధంగా చర్యలు తీసుకుంటామని, గీతం లోని అన్ని ప్రయోగశాలలకు నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కేలిబ్రేషన్ లేబరేటరీస్ గుర్తింపును పొందాలన్నది తమ ఉద్దేశ్యమన్నారు.

కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఉత్తమ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ముఖ్యఅతిథి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కు చెందిన డాక్టర్ వి.శ్రీనివాస్, డాక్టర్ ఎలిజిబెత్ రాణి, డాక్టర్ తాళ్లూరి శేఖర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ పార్మశీ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్. మాతృశ్రీ అన్నపూర్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యు.వి.ఆదినారాయణ రావు ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు అందుకోగా, భోదనేతర సిబ్బందిలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.ఎన్.ఆర్.గోవిందరాజులు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సీనియర్ అసిస్టెంట్ బి.రమాదేవి, గీతం హరిత వనాల సూపర్‌వైజర్ పి.వెంకటేశ్వరరావు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సుదీర్ఘ కాలం నుంచి అటెండర్‌గా పని చేస్తున్న ఎమ్.రామరాజు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. గీతం వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన బెస్ట్ స్పీకర్ అవార్డు పోటీలలో విజేతలుగా నిలిచిన గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ విద్యార్థిని ఎస్.రవీనారెడ్డి, గీతం బెంగళూరు ప్రాంగణం విద్యార్థిని జి.సాయి అభిగ్న, గీతం స్కూల్ ఆఫ్ లా విద్యార్థిని ఆస్థా పాండే లకు ముఖ్యఅతిథి బహుమతులు అందజేశారు.

వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. జాతీయతా భావాన్ని ప్రభోదించే వివిధ బృందగానాలతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని విద్యార్థులు వీనులు విందుగా వినిపించారు.కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, ప్రొఫెసర్ పి.వి.శివపుల్లయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.రామకృష్ణ, గీతం కార్యదర్శి బి.వి.మోహన్‌రావు, కోశాధికారి బి.ఎస్.ఎస్.ఎన్.రాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళలకు అత్యుత్తమ నేస్తం 'రిలయన్స్ జ్యుయెల్స్'

### - 10 వ వార్షికోత్సవం సందర్భంగా బంపర్ ఆఫర్లు

విశాఖపట్నం : విస్తృతశ్రేణిలో విశిష్ట డిజైన్లను అందిస్తూ, రిలయన్స్ జ్యుయెల్స్ 2007లో తమ ప్రయాణం ప్రారంభించింది. ఈ ప్రయాణంలో రిలయన్స్ జ్యుయెల్స్ ప్రతీ సందర్భానికి అనువైన తన విశిష్ట కలెక్షన్స్‌తో దేశవ్యాప్తంగా కొనుగోలుదారులను విజయవంతంగా చేరుకోగలిగింది.ఆభరణాల్లో విన్నూతతో రిలయన్స్ జ్యుయెల్స్ ప్రతీ ఒక్క నూతన కలెక్షన్‌కు భారతదేశ వ్యాప్తంగా కొనుగోలు దారుల హృదయాలను గెలుచుకోగలిగింది. బ్రాండ్ 10 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి కొనుగోలుదారు కూడా జేబుపై పెద్దగా భారం పడకుండానే డైమండ్‌ను సొంతం చేసుకోవాలంటే తమ కలను నిజం చేసుకునే అవకాశాన్ని పొందుతున్నారు.పెండెంట్, ఇయర్ రింగ్స్ ఎక్స్‌క్లూజివ్ డైమండ్ సెట్‌ను రూ.10 వేలకే భారతదేశవ్యాప్తంగా తమ షోరూంలో అందిస్తోంది. రిలయన్స్ జ్యుయెల్స్ ఎక్స్‌క్యుజివ్ వార్షికోత్సవ ఆఫర్‌ను కూడా మీరు పొందవచ్చు. దీని కింద బంగారు ఆభరణాల తయారీ ఛార్జీలపై 50 శాతం తగ్గింపు, డైమండ్ జ్యుయలరీ తయారీ ఛార్జీలపై 100 శాతం తగ్గింపు పొందవచ్చు. అంతేకాకుండా ఎస్‌బీఐ క్రెడిట్, డెబిట్ కార్డుపై ఐదు శాతం క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చు. ఆగస్టు 5 నుంచి ఆగస్టు 15 వ తేదీ వరకు ఈ ఆఫర్‌ను వినియోగించుకోవచ్చు.

(నిబంధనలు వర్తిస్తాయి). ఈ ఆఫర్‌ను వినియోగించుకునేందుకు మీ సమీపంలోని షోరూమ్‌ను సందర్శించండి.

ఈ సందర్భంగా సంస్థ సీఈవో సునీల్ నాయక్ మాట్లాడుతూ "కంపెనీ ఉన్నత శిఖరాలను వృద్ధి చెందుతున్న తీరు ఎంతో ఆనందాన్ని అందిస్తోందన్నారు. రిలయన్స్ జ్యుయల్స్ ఎప్పుడూ అత్యుత్తమ, విశిష్ట జ్యుయలరీని అందుబాటు ధరలకు సొంతం చేసుకునే అవకాశాన్ని కొనుగోలుదారులకు అందిస్తోంది.

అందుబాటు డైమండ్ పెండింగ్ సెట్‌ను ప్రవేశపెట్టడం అనేది ఈ దిశలో మరో ముందుడుగు. 10 వ వార్షికోత్సవం సందర్భంగా తమ కొనుగోలుదారులు సౌకర్యార్థం ముంబైలోని మాతుంగ, బెంగుళూరులోని కమ్మన్‌హళ్లిలలోని ట్రెండ్స్ షోరూమ్స్‌లో షాప్ ఇన్ షాప్ - రిలయన్స్ జ్యుయల్స్ కియోస్క్‌ను ఆవిష్కరించినట్టు తెలిపారు.

# రెండు వరుసలకు పచ్చజెండా...

గుంతకల్లు: గుంతకల్లు - కల్లూరు మధ్య డబుల్‌లైన్ నిర్మాణ పనులతో పాటు అధికారులు ట్రాక్షన్ పనులు కూడా చేపట్టారు. ప్రస్తుతం దాదాపు రూ.200 కోట్లతో రెండు రకాల పనులను చేస్తున్నారు. మొత్తం 42 కి.మీ.ల విద్యుదీకరణ పనులు చేయడానికి రూ.50 కోట్లు కేటాయించారు. ధర్మవరం నుంచి గుత్తి మీదుగా గుంతకల్లుకు ఇప్పటికే ట్రాక్షన్ లైన్ ఉంది. రైళ్లు గుత్తి మీదుగా వెళ్లకుండా కల్లూరు నుంచి వెంకటాంపల్లి, గూళ్లపాల్యం మీదుగా గుంతకల్లుకు చేరడానికి ప్రస్తుతం ట్రాక్షన్ లైన్ అవసరం ఏర్పడింది. ఇప్పుడున్న సింగిల్‌లైన్‌ను విద్యుదీకరిస్తున్నారు. డబుల్ లైన్ పనులు చేసే సమయంలో సమాంతరంగా ట్రాక్షన్ పనులను కూడా చేపడతామని సంబంధిత అధికారులు చెప్పారు. విద్యుదీకరణ లేకపోవడంతో పలు రైళ్లు గుంతకల్లుకు రాకుండానే నేరుగా గుత్తి, అనంతపురం మీదుగా వెళుతున్నాయి. ట్రాక్షన్ పూర్తయితే కొన్ని రైళ్లను గుత్తికి పంపకుండా నేరుగా గుంతకల్లుకు నడపాలని, దీనివల్ల ప్రయాణికులకు ఒక గంట సమయం ఆదా అవుతుందని అధికారులు తెలిపారు. డబుల్‌లైన్ పనులు పూర్తయితే కల్లూరు నుంచి రైళ్లు అరగంటలో గుంతకల్లుకు చేరుకుంటాయి.

మొదటి పేజీ తరువాయి

## బెదిరింపులకు పాల్పడితే విధ్వంసం చూస్తారు

చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇలాగే బెదిరింపులకు పాల్పడితే ఎప్పుడూ చూడని విధ్వంసం చూడాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించారు. జులై నెలలో ఉ.కొరియా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన విషయం తెలిసిందే. ఆ క్షిపణుల ప్రయోగాన్ని భారత్ సహా ఇతర దేశాలు తీవ్రంగా ఖండించాయి. దాంతో పాటు ఉ.కొరియాతో ఉన్న వాణిజ్య సంబంధాలను కూడా భారత్ ఈ ఏడాది ప్రారంభంలోనే తెగదెంపులు చేసుకుంది. భారత్ తీసుకున్న నిర్ణయాన్ని అప్పట్లో ట్రంప్ ప్రభుత్వం ప్రశంసించింది.

## జగన్ అబద్ధం ఆడడు.. ఏం చెప్తే అదే చేస్తాడు

ప్రచారంలో భాగంగా నాలుగో రోజు శనివారం వైఎస్ జగన్ రోడ్ షో... గోస్పాడు, శ్రీనివాసపురం, యాలూరు మీదగా కొనసాగింది. ఉద్యోగాల పేరుతో యువతను కూడా చంద్రబాబు మోసం చేశారని, జాబు రావాలంటే బాబు రావాలి అన్నారని, లేదంటే రూ.2వేల నిరుద్యోగ భృతి అన్నారు... ఏమైందని వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటి వరకూ ప్రతీ ఇంటికీ చంద్రబాబు రూ.76వేలు బాకీ పడ్డారన్నారు. పేదవారిని కూడా చంద్రబాబు వదిలిపెట్ట లేదని, ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇస్తామన్నారని, ఈ మూడున్నరేళ్లలో ఒక్క ఇల్లు అయినా కట్టించారా? అని అడిగారు. చంద్రబాబు సీఎం కాకముందు రేషన్ షాపుకు వెళితే తొమ్మిది రకాల సరుకులు ఇచ్చేవారని, కానీ బాబు సీఎం అయ్యాక బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదన్నారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు చెప్పిందేమిటి?..ఇప్పుడు చేస్తుందేమిటి?.. కర్నూలుకు ఎయిర్‌పోర్టు, ఉర్దూ వర్శిటీ, స్మార్ట్ సిటీ, ట్రిపుల్ ఐటీ, రైల్వే వ్యాగన్ల ఫ్యాక్టరీ, ఫుడ్ పార్క్, ఇండస్ట్రీయల్ సిటీ అన్నారని, అంతేకాకుండా రైతులను మోసం చేసేందుకు గుండ్రేవుల ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారని, వీటిలో చంద్రబాబు ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు.

ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా చంద్రబాబు మళ్లీ వస్తున్నారని, మరోసారి మోసం చేసేందుకు మళ్లీ టేప్ రికార్డర్ ఆన్ చేస్తారని వైఎస్ జగన్ అన్నారు. నంద్యాలకు ఇది చేస్తా... అది చేస్తానంటూ మోసం చేస్తారని, హామీల పేరుతో ఇలా మోసాలు చేసే చంద్రబాబును ప్రశ్నించకూడదంట. ఇలాంటి వ్యక్తికి ఉరిశిక్ష విధించినా తప్పులేదు. చంద్రబాబులా నా దగ్గర డబ్బు, అధికారం, దుర్బుద్ధి, పోలీసులు లేరు. లేనిది ఉన్నట్లుగా, ఉన్నది లేనట్లుగా చూపే చానళ్లు, పేపర్లు నా దగ్గర లేవు.

నాకున్న ఆస్తి నాన్నగారు ఇచ్చిన పెద్ద కుటుంబమే. వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజల గుండెల్లోఉన్నాయి. జగన్ అబద్ధం ఆడడు.. ఏం చెప్తే అదే చేస్తాడు. జగన్ నాన్నాల రైతుల గురించి, అక్కచెల్లెమ్మల గురించి ఆలోచిస్తాడు. అవినీతి సొమ్ముతో మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు వస్తారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లే.. ప్రజలను కొనుగోలు చేయాలని చూస్తారు.

మూటలు, మూటలు డబ్బులు పట్టుకుని వస్తారు. రూ.5వేలు ఇచ్చి, దేవుడి పటంపై ప్రమాణం చేయించుకుంటారు. అలాంటి సమయంలో దేవుడిని ప్రార్థించి లౌక్యంగా ఓటేయండి. ధర్మం, న్యాయంవైపు నిలబడండి. నవరత్నాలతో అందరి జీవితాల్లో వెలుగులు నింపుతా. మీ ఓటుతో నేను వెంటనే ముఖ్యమంత్రి కాకపోవచ్చు. కానీ ఏడాది తర్వాత జరిగే కురుక్షేత్రానికి ఈ ఎన్నికే నాంది. వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించండి అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

## ఎన్డీయేలోకి నితీశ్‌కు ఆహ్వానం

జేడీయూ భాగస్వామ్యమైనప్పుడు కేంద్ర ప్రభుత్వంలో చేరడమనేది సహజమైన విషయమేనన్నారు. మహా కూటమి నుంచి ఇటీవల జేడీయూ విడిపోయి భాజపాతో కలిసి బిహార్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## చైనా సరిహద్దులో భారీగా భారత సైన్యం

సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలోని చైనా సరిహద్దుకు భారీగా సైనిక బలగాలను పంపినట్లు పీటీఐ సహా కొన్ని మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే దీనిపై ఆర్మీ అధికారులు స్పందించేందుకు నిరాకరించారు. సైన్యం అంతర్గత వ్యవహారాలను బయటకు వెల్లడించకూడదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.

డోక్లాం వివాదం నేపథ్యంలో ఇరు దేశాల మధ్య గత రెండు నెలలుగా ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. డోక్లాం ప్రాంతం తమ దేశంలోని భూభాగమేనని చెబుతూ అందులో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టింది చైనా. అయితే అది భారత్-భూటాన్-చైనా ట్రైజంక్షన్ కావడంతో ఆ పనులను భారత సైన్యం అడ్డుకుంది. రోడ్డు నిర్మాణం చేపడితే.. అది భారత సరిహద్దు భద్రతపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీంతో ఆ పనులను సైన్యం అడ్డుకుంది. అయితే అప్పటి నుంచి చైనా.. భారత్‌పై హెచ్చరికలకు పాల్పడుతోంది. భారత సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని లేదంటే యుద్ధమే పరిష్కారమని బెదిరింపులకు దిగింది.

కాగా.. భారత్ మాత్రం దౌత్యపరమైన చర్చలతో పరిష్కారం సాధ్యమవుతుందని భావిస్తోంది.

కానీ.. చైనా మాత్రం ఈ విషయాలను పట్టించుకోకుండా దూకుడుగా వ్యవహరిస్తోంది. దీంతో చైనాకు దీటుగా బదులిచ్చేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో డోక్లాంలో ఏం జరగబోతోందనన్న ఉత్కంఠ నెలకొంది.

## సెప్టెంబర్ 1న గుజరాత్‌లో సత్యాగ్రహ దీక్ష

ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానించామని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఈ నిరసనతో తమ సత్తా చాటాలని కాంగ్రెస్ భావిస్తోంది.

ప్రస్తుతానికి విపక్ష పార్టీలు ఈ నిరసనకు మద్దతు తెలుపుతాయా? లేదా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## చిన్నారుల మరణానికి కారణమదే...

పరిశుభ్రత లేకపోవడం, బహిరంగ మలమూత్ర విసర్జనే కారణమవుతోందని అన్నారు. 'ఒక సమస్య ఉంది. అది ప్రతి ఒక్కరికీ సవాలు అవుతోంది. అయితే ఆ సమస్యకు కూడా పరిష్కారం ఉండితీరుతుంది' అని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రతపై సామాన్య ప్రజల్లో అవగాహన లేకపోడవం కూడా ఈ తరహా మరణాలకు ఒక కారణమవుతోందన్నారు. ఒక సమస్య ఉన్నట్టు ప్రభుత్వం గుర్తిస్తే ఆ బాధ్యత నుంచి తప్పించుకోలేదని, పరిష్కారంతోనే ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కాగా, గోరఖ్‌పూర్ దుర్ఘటనపై మెజిస్టీరియల్ దర్యాప్తునకు యోగి ప్రభుత్వం ఆదేశించింది. నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజీవ్ మిశ్రాను సస్పెండ్ చేసింది.

## నెలాఖరులోగా విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ లాంజి నిర్మాణం

పూర్తి అయినందున మిగతా పనుపను త్వరతి గతిన పూర్తి చేయాలన్నారు. లాంజికు విమానాశ్రయ రోడ్డుకు అనుసంధానించే కల్వర్టు నిర్మాణం గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎన్‌టిపిసి అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. లాంజి పక్కన లోతట్టు ప్రాంతమున్నందున ఎన్‌టిపిసి వారు ఫ్లైయాష్‌తో ఆ ప్రాంతాన్ని నింపి చదును చేయాలన్నారు. ఏది ఏమైనా తదుపరి ముఖ్యమంత్రి పర్యటనకు నిర్మాణాన్ని పూర్తి చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించుకోవాలన్నారు. లాంజి చుట్టూ అందమైన మొక్కలను నాటి సుందరీకరణ చేయాల్సిందిగా ఉడా డిఎఫ్ఓ రామ్మోహన్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ లక్ష్మీనారాయణ, ఎన్‌టిపిసి అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు

విజయవాడ: నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగమేళాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు.

జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అనంతరం ఆయా రంగాల్లో శిక్షణ పొంది నైపుణ్యాన్ని పెంపొందించుకున్న యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు.

జిల్లాలో నైపుణ్య శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శరత్‌బాబు, డిప్యూటీ డైరెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు డి.సుధాకర్, విజయకుమార్, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణనగర్‌లో నివసిస్తున్న ఉరుకూటి సన్యాసమ్మ చనిపోయింది. శుక్రవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన చంద్రన్న భీమపథకం ద్వారా 5000 /- రూపాయలు (ఐదు వేల రూపాయలు ) తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు గంకల అప్పారావు చేతులమీదుగా ఇవ్వడమైనది. అలాగే గంకల అప్పారావు తన సొంత సహాయనిధి నుండి 1000/- సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు, జన్మభూమి కమిటీ సభ్యులు, కోరిబిల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగు కమిటీ సమావేశాలకు ఉన్నతాధికారులే హాజరు కావాలి

## జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్



విశాఖపట్నం: జిల్లా పరిషత్తు స్టాండింగు కమిటీ సమావేశాలకు ఆయా శాఖల ఉన్నతాధికారులు తప్పక హాజరుకావాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సిఇవో ఛాంబరులో ఛైర్‌పర్సన్ ఆధ్వర్యంలో 2వ, 4వ స్టాండింగు కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టాండింగు కమిటీల సమావేశాలకు క్రిందిస్థాయి అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా హాజరౌతున్నారని, జెడ్పీటీసీలు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేకపోతున్నారని అన్నారు. ఒకవేళ ఉన్నతాధికారులు సెలవుపై లేదా వేరే విధులలో వుంటే వారు ఛైర్‌పర్సన్ నుండి ముందస్తు అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతి నెల 25వతేదీ లోగా వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపుతున్నామని, ఈనెలలో వారికి పింఛను మంజూరు అవుతుందని సమాధానమిచ్చారు. ఈ సమావేశాల్లో పాడేరు జెడ్పీటీసీ పి.నూకరత్నం, చింతపల్లి జెడ్పీటీసీ ఎం.పద్మాకుమారి, సిఇవో జయప్రకాష్ నారాయణన్, ఆయా కమిటీలకు చెందిన శాఖల అధికారులు హాజరైనారు.

## సిసి రోడ్ల నిర్మాణంకు

# రూ. 20లక్షలు మంజూరు



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ గోశాల లేఔట్ లో ఉన్న గిరిజన కాలనీ సిసి రోడ్ల నిర్మాణంకు మంత్రి ఘంటా శ్రీనివాసరావు రూ. 20 లక్షలు మంజూరు చేసారు. ఈ విషయమును అర్బన్ జిల్లా అధ్యక్షులు పాశర్ల ప్రసాద్ గిరిజనులకు శనివారం తెలియజేసారు. అందుకు గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని నిర్లక్ష్యం వహించే ఇంజనీర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారని అయన తెలిపారు స్మార్ట్ సిటీలో ఉన్న ప్రతి వార్డులో ఉన్న ప్రాంతాలన్నిటిలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని ప్రసాద్ తెలిపారు.

# వైయస్ఆర్‌సీపీ నవరత్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



అచ్యుతాపురం: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటంచిన నవరత్నాలు పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం హరిపాలెం గ్రామంలో మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డెడ మాట్లాడుతూ నవరత్నాల పథకం ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఈనెల 17న యలమంచిలిలో ఏర్పాటు చేసిన సదస్సు విజయవంతం అయ్యేలా నాయకులు, కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేపల వెంకటరమణ, జిల్లా కార్యదర్శిగా నర్మాల రామకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీగా గిలకంశెట్టి కాంతారావు, బిల్లా ప్రకాశరావు నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ, యూత్ అధ్యక్షులు గండిబోయిన వెంకట్, చోడిపల్లి అప్పారావు, దాసరి లక్ష్మణరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవదాన దినోత్సవం



ప్రముఖ నెఫ్రాలజిస్ట్
పి.శ్రీరామ్ నవీన్

విశాఖపట్నం : జిల్లా పరిషత్ మైక్యూర్ ఆసుపత్రి ఆవరణలో అవయవధాన దినోత్సవం సంధర్భంగా మైక్యూర్ ఆసుపత్రిలో గల ప్రముఖ నెఫ్రాలజిస్ట్ పి.శ్రీరామ్ నవీన్ ఆయన మాట్లాడుతూ అవయవ దాన ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిపించుటకు మరియు ప్రోత్సాహించుటకు ప్రతి సంవత్సరం ఆగష్టు 13 న జరుపుకునే ఈ దినోత్సవమునకు మంచి స్పందన కలుగుతునప్పటికి మన భారతదేశం పాశ్చ్యాత్త దేశాలు అయినటువంటి స్పైన్,బెలిజియమ్ వగైరా దేశాలతో పోల్చి నట్టయితే ఈ అవయవ దానాల శాతం చాలా కనిష్టమని తెలిపారు. గుండె, కిడ్నీ, కాలేయము, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, కళ్ళు, చర్మ టిష్యూ, రక్త నాడులు మొదలగు అవయ వాలు ముఖ్యంగా చేయదగ్గ ప్రధాన అవయ దాన్నాలని తెలిపారు. ఒక్కో అవయవ దాత కనీసం 8 మందికి తన అవయవాలను దానం చేసే అవకాశం ఉందని, తద్వారా 8 కుటుం బాలను ఆదుకోగలరని తెలిపారు. అయితే ఇది ప్రధమంగా కుటుంబములో గల బ్రతికి ఉన్న వ్యక్తి అవయవదానం చేయుటకు నిశ్చిత్తముతొ కేవలము తన కుటుంబీకులు లేదా సన్నిహితులకు అవయవదానం చేయగలరని దీనిని live related donation అని పిలుస్తారన్నారు.

# వీనుల విందుగా సింహగిరీశుని సహస్ర దీపాలంకరణ



సింహాచలం : సింహగిరీసుని సన్నిధిలో ఆస్థాన మండపంలో సహస్ర దీపాలంకరణ ఆర్జిత సేవ ఘనంగా జరిగింది. ఆలయంలో సహస్ర దీపాలంకరణ ఉత్సవం, వూంజల్ సేవ నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వరాహలక్ష్మీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వూయలపై ఉంచారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య శ్రీవారికి వూంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీవారి ఉత్సవమూర్తుల చుట్టూ సహస్ర దీపాలు వెలిగించారు. అర్చక స్వాములు వేడుక నిర్వహించారు. అధిక సంఖ్యలో ముత్తదువులు పాల్గోన్నారని సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులు తెలిపారు . ప్రతి శనివారం సాయంత్రం సహస్రదీపాలంకరణ ఆర్జిత సేవ జరుగుతుందని కార్య నిర్వాహణాధి కారి కోడూరు రామచంద్రమోహన్ తెలిపారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు 250 రూపాయల టిక్కెట్లు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతి శనివారం సాయంత్రం ఐదుగంటల తరువాత దేవాలయ అస్థాన మండపంలో దీపాలంకరణ సేవ జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రతినెల స్వాతినక్షత్రం రోజున నృసింహ యజ్ఞం ఉంటుందని ఆయన తెలిపారు . ఈ యజ్ఞం చేయించుకునే భక్తులు 2500 రూపాయలు టిక్కెట్టు తీసుకోవాలని ఆయన తెలిపారు. స్వాతినక్షత్రం సింహాద్రి నాధుని అవతార నక్షత్రమని ఆ రోజు ఉదయం 7.30 గంటల నుండి 9.30 గంటల వరకు యజ్ఞం నిర్వహిస్తామని ప్రధానార్చకు గొడవర్తి గోపాలకృష్ణ, శ్రీవాసాచార్యులు తెలిపారు . యజ్ఞంలో ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులంతా సద్వినియోగం చేసుకుని సింహాచలేశుని కరుణకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఈనెల 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం : హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈనెల 15న ఎంవీపీ కాలనీలో గల ఆళ్వార్‌దాస్ గ్రౌండ్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి యధురాజ దాస తెలిపారు. డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా హరినామ జపయజ్ఞం నిర్వహిస్తామన్నారు. భక్తులు 108 సార్లు హరేకృష్ణ మహా మంత్రాన్ని 108 పలకల మీద జపిస్తారన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా బాల గోపాలునికి ఉయ్యాల సేవ నిర్వహిస్తామని, అదేవిధంగా ఉదయం 6.30 గంటలకు, అదేవిధంగా అదేరోజు రాత్రి 10 గంటలకు అభిషేకాన్ని నేత్రపర్వంగా జరిపిస్తామన్నారు. ఉదయం 8.30 నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా ప్రఖ్యాత కళాకారులు వెంకటకృష్ణ, గణేష్, త్యాగరాజ్, కె.సరస్వతి, చైతన్య బ్రదర్స్, మండపాక శారదలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులందరికి ఉచిత ప్రసాదాలు అందజేస్తామని తెలిపారు.

## నీరు లేక ఇబ్బందిపడుచున్న

# గిరిజన విద్యార్థినులు



అనంతగిరి : మండలంలో గల అనంతగిరి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల-2లో మంచినీరు లేక విద్యార్థినులు చాలా బాధలు పడుచున్నారు. ఇచ్చట మంచినీరు ట్యాంకు కట్టి మూడు సంవత్సరాలు అయింది. ట్యాంకు పాడైపోయింది. అప్పటినుంచి విద్యార్థినులు నీరులేక చాలా బాధలు పడుచున్నారు. బాలికలు స్నానాలకు చాలా దూరం వెల్లి గెడ్డలో చేయవలసివస్తుంది. మంచి నీరు లేక కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యం పాలవుచున్నారు. బాలికలకు చర్మరోగాలతో చాలా బాధపడు చున్నారు. బాత్‌రూంలు పాడై పోయినవి. మంచి నీరు ట్యాంకు పాడయి పోయినది.

ఇదివరకు గత పాడేరు ఐటి డిఎ ప్రాజెక్టు అధికారి హరి నారాయణ పాఠశాలకు గ్యాస్ సరఫరా చేసేవారు. ఇప్పుడు గ్యాస్ సరఫరా లేక కట్టెలపొయ్యి మీద వంటచేసి పిల్లలకు పెడుతున్నారు. కట్టెలపొయ్యి మీద వండటం వలన పిల్లలకు సరియైన టైంలో భోజనం పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. మండల కేంద్రంలోనే ఇలావుంటె మండలంలో మారు మూల వున్న హాస్టళ్ల పరిస్థితి ఎలా వుంటుందో గమనించవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజన ఆశ్రమ పాఠ శాలలో మంచి నీరు వంటగ్యాసు వెంటనే ఏర్పాటు చేయ వలసినదిగా కోరుచున్నారు.

## రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాఖపట్నం: రంగస్థల కళాకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఉత్తరాంధ్ర రంగస్థల కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వంకాయల మారుతీ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కురుటి సత్యనారాయణ, గంటా అప్పారావు, నాగేశ్వరరావు, చిన్నారెడ్డి, మొగ్గ సత్య నారాయణ, రామచంద్రరావు, బాదంగీర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న సబ్బవరంలో శ్రీకృష్ణ జయంతి మహోత్సవం



జయంతికి ముస్తాబైన శ్రీకృష్ణుని ఆలయం

సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణ మందిరంలో ఈనెల 14న సోమవారం శ్రీ కృష్ణ జయంతి మహోత్సవం నిర్వహించబడునని ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం విలేకర్లకు తెలిపారు. హేమళంబినామ సంవత్సర శ్రావణ బహుళ సప్తమి ఆదివారం నుండి సోమవారం వరకు శ్రీ కృష్ణ జయంతోత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించ బడును. సోమవారం ఉదయం 6గంటలు నుంచి రాజేటి అప్పల నరసింహచార్యులతో శ్రీ కృష్ణునుకు విశేషమైన పూజలు, అభిషేకాలు నిర్వహించబడును. సాయంత్రం 4 గంటలకు 12 సంవత్సరాల లోపు పిల్లలకు శ్రీ కృష్ణ వేషధారణ మరియు భగవద్గీత పోటీలు నిర్వహించును. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వబడును అని కమిటీ వారు తెలిపారు. సాయంత్రం 6గంటలకు ఉట్ల సంబరం జరుగునని అన్నారు. అనంతరం చిడతలు, స్వామి గారడీలు, కోలాటాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించబడును. రాత్రి 8గంటలకు స్టైల్ ప్రొఫెషనల్ ఈవెంట్స్ అను డ్యాన్స్ బేబి డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడును. కావును చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి, భక్తి శ్రద్ధలతో పూజా కార్య( కమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ వారు కోరారు.

ప్రతి శనివారం శ్రీకృష్ణ ఆలయంలో అభిషేకములు, ప్రతి ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించ బడును.


**BEFORE THE HONOURABLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPATNAM**
**CREDITORS I.P.58/2015**

**Between:**
**Sabbella Raj Kumar ...Petitioner**
**And**
**1.Kunapareddy Ranga Rajesh Kumar**
**2.Smt.Gudivada Jaya Mutya Sudha Rani ...Respondents**

**To: 2nd respondent**
**Smt.Gudivada Jaya Mutya Sudha Rani, W/o.Rama Krishna, hindu, aged 43 years, residing at D.No.4-45-13/3, Srinivasa Nilayam, Baba Bazar, L.B.Colony, Visakhapatnam.**

Whereas the above petitioner has filed the above application in the Creditors I.P. against you seeking adjudication of first of you as insolvent and for cancellation of a registered sale deed executed by first of you in favour of second of you and for other reliefs mentioned therein. Whereas, it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently, the receipt of notice/ summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substituted service of notice/summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addtional Senior Civil Judge Court, Visakhapatnam on 05-10-2017 at 10.30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

**(By Order of the Hon'ble Court)**

**V.SATISH, Advocate**
**D.No.4-57-2/1, LIG-55,**
**Lawsons Bay Colony,**
**Visakhapatnam-17**
**Ph:98485 18385**



**IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A. 201/16, O.S.506/2003**

**Between :**
**Smt.S.Manga Tayaramma ...Petitioner/Plaintiff**
**And**
**Sri.S.Suryanarayana(died) & others ...Respondents**
**To**
**Respondent-12:**
**Sri.Pilli Narendravasu Reddy, S/o.Venkata Ramana Reddy, D.No.53-18-5, Maddilapalem, Visakhapatnam.**
**Respondent-13:**
**Smt.Deverakonda Jyothi, W/o. P.Narendravasu Reddy, D.No.53-18-5, Maddilapalem, Visakhapatnam.**
**Respondent -16:**
**Smt.Saripalli Jahnavi Priya, S/o.Late Srinivasa Rao, Hill View Apartment, Flat No.504, D.No.13-1125/50, Near Durga Temple, Near Ambedkar Statue, Arilova, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above petitioner filed the above petition to bring the legal representatives of the deceased 3rd defendant and the same is coming up for your notice therefore you are required to attend before the Court on **28-08-2017** by **10.30 a.m.** either in person or through your counsel, to submit your objections, else, the matter will be decided in your absence.

**N.SAI KRISHNA,**
**Advocate,**
**D.No.53-17-51/3,**
**Maddilapalem,**
**Visakhapatnam.**
**Cell No.8143261769**

# విజయభాను

## సంపాదకీయం

### భద్రతారాహిత్యం తగదు

చండీగఢ్‌లో ఐఏఎస్ అధికారి కుమార్తెను బీజేపీ హర్యానా విభాగం అధ్యక్షుడి కుమారుడు, అతడి మిత్రుడు వెంబడించి అపహరణకు ప్రయత్నించడం, అతడి పట్ల పోలీసులు మొదట్లో ఉపేక్ష వహించడం మహిళల భద్రతారాహిత్యానికి అద్దం పడుతున్నది. ఈ నెల నాలుగవ తేదీ శుక్రవారం రాత్రి వర్ణిక కుందు అనే 29 ఏండ్ల యువతి చండీగఢ్‌లోని ఒక ప్రధాన వీధిలో కారు సొంతగా నడుపుకుంటూ తమ ఇంటికి పోతున్నప్పుడు బీజేపీ నేత సుభాష్ బరాలా కుమారుడు వికాస్, ఆయన మిత్రుడు ఆశిష్ ఆమెను తమ కారులో వెంబడించారు. ఆమె కారు ను వేగంగా నడుపుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేసేకొద్దీ, దుండగులు దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం వెంటబడ్డారు. వర్ణిక వెల్లడించిన వివరాల ప్రకారం- వారు అమె కారును అనేక చోట్ల అడ్డుకున్నారు. ఒకచోట తమ కారును అడ్డుపెట్టి ఆపగలిగారు. వారిలో ఒకరు ఆమె కారు దగ్గరకు వచ్చి కారు అద్దాలపై కొట్టడమే కాకుండా, తలుపు తెరవడానికి ప్రయత్నించాడు. వర్ణిక వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తూనే పోలీసులకు సమాచారం అందించడం వల్ల వారు వెంటనే వచ్చి కాపాడారు. పోలీసులు దుండగులు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తక్షణం స్పందించి ఆమెను కాపాడటం ప్రశంసనీయమే. వారు సమయానికి రాకపోతే తన పరిస్థితి ఎట్లా ఉండేదోనని బాధితురాలు కూడా అంటున్నారు. కానీ దుండగులను పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయిన తరువాత పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, ఆ తరువాత వారు నిర్వహించిన పాత్ర, కేసును నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలకు తావిస్తున్నది. దుండగులు ఒక యువతిని వెంటాడటం, కారు తలుపును తెరిచే ప్రయత్నం చేయడాన్ని బట్టి వారి దురుద్దేశం ఏమిటో తెలుస్తూనే ఉన్నది. కానీ పోలీసులు యువతిని వెంబడించారనే సాధారణ కేసు పెట్టి, వారిని అరెస్టు చేసిన కొద్ది గంటలలోనే బెయిల్‌పై విడుదల చేశారు. ఆ తరువాత కూడా ఆమెను అడ్డుకున్నారు అని మాత్రమే చేర్చారు. తనను అపహరించడానికి ప్రయత్నించారని ఆమె వెల్లడించలేదని పోలీసులు సమర్థించుకున్నారు. కానీ వారు తన కారు తలుపు తెరువడానికి ప్రయత్నించారని, తనను అపహరించాలనేది వారి ఉద్దేశమని స్పష్టమని ఆమె తన రాతపూర్వక ఫిర్యాదులోనే పేర్కొన్నారు. దుండగులు వర్ణికను వెంటాడిన రహదారిపై సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు మొదట అన్నారు. ఈలోగా దుండగుల తరఫున బాధితురాలికి వ్యతిరేకంగా దుష్ప్రచారం మొదలైంది. బీజేపీ నేత ఒకరు ఆ అమ్మాయి రాత్రి పూట బయటకు ఎందుకు వెళ్ళినట్టు అనే రీతిలో వ్యాఖ్య చేశారు. ఆమె ఫేస్‌బుక్‌లో పెట్టుకున్న మిత్రులతో దిగిన ఫొటోలను తప్పుడు అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానిస్తూ సోషల్ మీడియాలో ప్రచా రం సాగింది. ఇంతలో నాయకులు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పత్రికల్లో, టీవీల్లో ప్రచారమై, ఒత్తిడి రావడంతో పోలీసులు తప్పనిసరై అపహర ణ యత్నం అని చేర్చి నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి వారిని అరెస్టు చేశారు. సీసీటీవీ దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి. వాటిలో వర్ణిక కారును దుండగుల కారు వెంటాడుతున్నట్టు స్పష్టంగా ఉన్నది. అయితే ఆమెను అడ్డుకున్న చోట మాత్రం కెమెరాలు పనిచేయడం లేదని అంటున్నారు. దుండగులను అరెస్టు చేసినప్పుడు వచ్చిన వైద్యుడు వారి నోటి నుంచి మద్యం సేవించిన వాసన వస్తున్నదని వెల్లడించారు. అయితే రక్త పరీక్ష చేయించు కోవడానికి వారు నిరాకరించారు. వారు మద్యం కొనుక్కున్న దృశ్యాలు కూడా లభ్యమయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనాలను కూడా పోలీసులు సేకరించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడటం సాధ్యం కాలేదు కానీ, వారికి ఆ ఉద్దేశం ఉన్నదనే ది స్పష్టం. బాధితురాలు ఒక ఉన్నతాధికారి కుమార్తె కనుక ధైర్యంగా నిలబడి న్యాయం కోసం పోరాడుతున్నారు. కానీ బీజేపీ హర్యానా శాఖ అధ్యక్షుడు తన కుమారుడికి అండగా నిలబడినందుకు, పార్టీ ఆయనను తప్పు పట్టడం లేదు. మొదట్లో పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించారు. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అయినందు వల్ల అధికార యంత్రాంగం కేంద్రం అజమాయిషీలో ఉంటుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వమైనా వెంటనే స్పందించి, అనుమానాలకు తావులేకుండా వ్యవహరించవలసింది. తమది భిన్నమైన పార్టీ అని బీజేపీ నేతలు అధికారంలోకి రాకముందే తరచు చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు కొడుకు చేసిన తప్పు కు తండ్రిని తప్పుపట్టడమేమిటని అంటున్నారు. నిజమే కానీ, రాజకీయ నాయకులు ఆదర్శ ప్రవర్తన కలిగి ఉండాలె.

# శరద్ యాదవ్‌కు నితీశ్ ఝలక్



ఢిల్లీ: జనతా దళ్(యునైటెడ్) మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత శరద్ యాదవ్‌కు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గట్టి ఝలక్ ఇచ్చారు. రాజ్యసభలో పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న శరద్ ఆ బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు జేడీయూ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ స్పీకర్ అయిన వెంకయ్యనాయుడుకు పార్టీ సమాచారాన్ని తెలియజేసింది. అంతేకాదు కొత్త ప్రతినిధిగా నితీశ్ సన్నిహితుడు ఆర్‌సీపీ సింగ్ పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. ఇంతకు ముందు మరో రాజ్యసభ సభ్యుడు అన్వర్ అలీపై కాంగ్రెస్ నిర్వహించిన బీజేపీ వ్యతిరేక సమావేశంలో పాల్గొనటంతో వేటు వేసిన విషయం తెలిసిందే. మొత్తం జేడీయూ తరపున పార్లమెంట్‌లో ఇద్దరు లోక్ సభ ఎంపీలు, ఆరుగురు రాజ్యసభ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తన మద్దతుదారులను సేకరించే పనిలో భాగంగా రాష్ట్రవ్యాప్త పర్యటనకు శరద్ సిద్ధమవుతున్న వేళ తాజా వేటుతో కొత్త పార్టీ ఏర్పాటు దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది.

# కేడీసీసీబీకి జాతీయ స్థాయిలో ప్రథమ అవార్డు

కరీంనగర్ : బ్యాంకు పరిపాలన రంగంతో పాటు రుణాల మంజూరు, వసూళ్లు ఇతర అంశాల్లో ప్రగతి సాధించినందుకు దేశంలోనే కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకును అత్యుత్తమ బ్యాంకుగా సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య చెన్నైలో ప్రకటించింది. రెండు రోజులు జరిగిన సదస్సులో శుక్రవారం మధ్యాహ్నం ఈ అవార్డును తమిళనాడు రాష్ట్ర సహకార మంత్రి సెల్లూరు కె.రాజు, ఆర్థికశాఖ మంత్రి డి.జయకుమార్ చేతుల మీదుగా కేడీసీసీబీ జిల్లా ఛైర్మన్ రాష్ట్ర సహకార బ్యాంకు ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు జిల్లా బ్యాంకు సీఈవో సత్యనారాయణరావుకు అందజేశారు. ఏటా జాతీయ సమాఖ్య సమావేశానికి దేశంలోని సహకార బ్యాంకుల ప్రతినిధులు హాజరవుతారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, గ్రామస్థాయిలో సహకార సంఘం, బ్యాంకుల ద్వారా అందించే సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులు ఇస్తారు. ఈ ఏడాది జిల్లా బ్యాంకుకు ప్రథమ అవార్డు లభించింది. ఈ అవార్డును తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి చేతులమీదుగా అందుకోవాల్సి ఉండగా ముఖ్యమంత్రి ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లారు. దీంతో ఒకరోజు ముందే గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఛైర్మన్ రవీందర్‌రావును ఈ విషయమై ముఖ్యమంత్రి పళనిస్వామి ప్రత్యేకంగా సన్మానించారు.

బ్యాంకు పనితీరు ఇలా : 2012-13 నుంచి ఐదేళ్లలో డిపాజిట్లు రూ.339 కోట్ల నుంచి రూ.963 కోట్ల వరకు పెరిగాయి. రుణాలు రూ.560 కోట్ల నుంచి రూ.980 కోట్లకు పెరగడమే కాకుండా వసూలు 99 శాతం ఉందని బ్యాంకు ఛైర్మన్ రవీందర్‌రావు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

# యోగి సర్కారుపై మండిపడ్డ అఖిలేశ్!



గోరఖ్‌పూర్: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇలాకాలోని బీఆర్డీ ప్రభుత్వ దవాఖానాలో పెద్దసంఖ్యలో చిన్నారులు చనిపోయవడంపై మాజీ సీఎం, ప్రతిపక్ష నేత అఖిలేశ్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. యోగి సర్కారు వైఫల్యానికి ఈ ఘటన నిదర్శనమని మండిపడ్డారు. 'బీయార్డీ మెడికల్ కాలేజీలో మరణాలపై యోగి సర్కారు నిజాలను వెల్లడించడం లేదు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రతినిధుల బృందం ఆస్పత్రిని సందర్శించి క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితిని వెలికితీసి.. ప్రభుత్వానికి తెలియజేయనుంది' అని చెప్పారు. 'రాష్ట్ర ప్రభుత్వం తన విధులను తాను నిర్వర్తించకుండా ఎస్పీ కార్యకర్తలను వెంటాడే పనిలో నిమగ్నమైంది. బరేలీ, బాలియాలలో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం' అని అఖిలేశ్ విమర్శించారు.

గోరఖ్‌పూర్‌లోని బాబా రాఘవ్‌దాస్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన పిల్లల సంఖ్య 63కు పెరిగింది. ఆస్పత్రిలో ద్రవరూప ఆక్సిజన్ అందుబాటులో లేని కారణంగానే వీరంతా మృత్యువాత పడ్డారు. ఆగస్టు 9 నుంచి 11 వరకూ చోటుచేసుకున్న ఈ మరణాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఆక్సిజన్, వైద్యం అందక చిన్నారులు చనిపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 'రాత్రికి రాత్రే యుద్ధానికి సిద్ధం'

న్యూజెర్సీ: అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ మాటలతో ఉత్తరకొరియాను లొంగదీయాలనే ఆలోచనను మానుకోవడం లేదు. తాజాగా ఆయన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌కు అల్టీమేటం జారీ చేశారు. అమెరికాను ఢీ కొట్టి నిలవాలనే ఆలోచన ఉత్తరకొరియా మానుకోవాలనే దిశలో ట్రంప్ ప్రసంగం సాగింది. ఒకవేళ ఉత్తరకొరియా గ్వామ్‌పై దాడి చేస్తే రాత్రికి రాత్రే యుద్ధానికి సిద్ధమంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వెనిజులా సంక్షోభంపై మిలటరీని ప్రయోగించాలని భావిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా ప్రపంచమార్కెట్లు కుదేలయ్యాయి. యుద్ధ భూతం రెక్కలు విప్పుకుంటుందేమోననే నిపుణుల సందేహాలు మరింత భయాందోళనలను పెంచు తున్నాయి. కొరియన్ మీడియా అయితే యుద్ధం జరిగితే తమ ప్రాంతం నాశనం అవుతుందని ఆందోళన వెలిబుచ్చింది. ట్రంప్ సంయమనంతో మాట్లాడాలని కోరింది. గ్వామ్ ద్వీపానికి ఏదైనా జరిగితే ఉత్తరకొరియాపై అణుదాడికి బీ-1బీ సూపర్‌సోనిక్ విమానాలు పసిఫిక్ మహాసముద్రంలో సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్ న్యూజెర్సీలో ఈ ప్రకటన చేసే ముందు వరకూ ఉత్తరకొరియా సముద్రజలాల్లో అమెరికా నేవీ లేదా వాయుదళానికి చెందిన హడావుడి ఏదీ కనిపించలేదు. కానీ, యుద్ధానికి తాము సన్నద్ధంగా ఉన్నామని ట్రంప్ చెప్పడం వింతగా అనిపిస్తోంది. ఎలాంటి హడావుడి లేకుండానే అమెరికా అన్నింటిని సమకూర్చుకుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ట్రంప్ వ్యాఖ్యలు కిమ్‌ను మాటలతో మెడలు వంచడానికేనని తెలుస్తోంది. ఇలాంటి వ్యాఖ్యలు ఆందోళనకర పరిస్థితులకు దారి తీస్తున్నాయి.

## కవి సమయం

### మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - భోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

| మాసం : శ్రావణ : షష్ఠి రా.7.55; అశ్విని తె.4.30; రా.వ.12.39ల 2.12 | శనివారం 13-08-2017 |
| --- | --- |

**మేషం :** ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం :** ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిథునం :** ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. **సింహం :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల :** స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం :** కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు :** ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం :** ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం :** గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. **మీనం :** ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించి నట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ వ్యాక్సిన్

## సూపరింటెండెంట్ సుధాశారదా ఆధ్వర్యంలో ఉమ



నర్సీపట్నం : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకోకుండా మిగిలి పోయిన వారికి ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ సుధాశారదా ఆధ్వర్యంలో ఉన్న నర్సింగ్‌స్టాఫ్‌ను ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తున్నారు. శుక్రవారం 50 మందికి వ్యాక్సిన్ వేసారు. ప్రత్యేకించి వీరికి వ్యాక్సిన్ వేసినట్టు అందరికి తెలిసే విదంగా బ్రొటన వేలిపై గుర్తులు కూడా వేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతిరోగిని ఉమ పలకరిస్తూ వారి వద్ద నుంచి వివరాలు సేకరిస్తున్నారు. వ్యాక్సిన్ వేసుకోలేని వారిని గుర్తించి కౌన్సిలింగ్ చేసి వ్యాక్సిన్ ఇస్తున్నారు.

# ఓటమి తప్పదనే జగన్ అనుచిత వ్యాఖ్యలు

## వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




నంద్యాల : నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో వైకాపా 30 వేల తేడాతో ఓడిపోవడం ఖాయమని, అందుకే జగన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆయన పట్టణంలోని 14, 15వ వార్డుల్లో మాజీ ఆర్‌ఐసీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డితో కలసి 15వ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తన్నారు. రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన పాలన అందించా రన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని నడి రోడ్డులో కాల్చాలనడం, ఉరి తీయాలనడం వంటి వ్యాఖ్యలు చూస్తే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిశాకే ప్రజలను రెచ్చగొడుతున్నట్లు ఉందన్నారు. మేం ఎక్కడా ఎవరికీ ఓటుకు రూ.5 వేలు ఇవ్వడం లేదన్నారు. మేం నంద్యాలలో చేస్తున్న అభివృద్ధిని చూపి ఓట్లు అడుగుతున్నా మని, డబ్బు సంచులు మాకు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు మధుసాయి, జయసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి తెదేపాను గెలిపించాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ కోరారు. ఆమె మండలంలోని శ్రీరామనగర్, సత్యనారాయణపురం, జిల్లెల్ల, కానాలపల్లె గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ కుటుంబం ప్రజా సేవకే అంకితమైందని పేర్కొన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అన్న బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

# నడుస్తున్న దశాబ్ధాలు –పెరుగుతున్న సౌకర్యాలు

## - అభివృద్ధి పథంలో అయ్యన్న మానస పుత్రిక

## - ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధాశారద



1970 సంవత్సరంలో అప్పటి వైద్యసేవలు అందించే గది



ప్రస్తుతమున్న ప్రాంతంలో నెలకొల్పిన పీహెచ్‌సీ (1976)

నర్సీపట్నం : దశాబ్ధాలు మారుతున్నాయి. కాలంతో పాటు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుంది. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి రాష్ట్రంను శాసించేస్థాయికి ఎదిగిన మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన మానస పుత్రికగా ఏరియా ఆసుపత్రిని ఎన్నుకున్నారు. అప్పటి నుంచే తదేక దీక్షతో 150 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడేషన్ చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు. 50 ఏళ్ల వెనక్కి వెళితే నర్సీపట్నం కృష్ణాబజార్ పాత పోస్టాఫీస్ వద్ద ఒకే ఒక గదిలో ఆసుపత్రి సేవలు అందేవి. తర్వాత ప్రస్తుతం ఉన్న ప్రాంతంలో పీహెచ్‌సీగా మార్పుచేస్తూ ఒక పెంకుటిల్లును ఏర్పాటు చేసారు. అయ్యన్నపాత్రుడు రాజకీయ రంగ ప్రవేశం చేసేవరకు దానిని పట్టించుకునే నాథుడే లేకపోయారు. ఆయన గెలిచిన ప్రతిసారి ఆసుపత్రికి ఏదొక రకంగా నిధులు సమకూర్చుతూ రోగులకు ఉపయోగపడే విధంగా సౌకర్యాలు కల్పిస్తూనే ఉన్నారు. ఏజెన్సీలో 11 మండలాలతో పాటు నర్సీపట్నం డివిజన్‌లోని పది మండలాలు గర్భిణులు, బాలింతలు, యాక్సిడెంట్లు, ఆపరేషన్‌లు ఇలా ఇక్కడ ఒత్తిడి పెరుగుతుంది. అయినప్పటికీ ఇటీవల డాక్టర్ సుధాశారదా సూపరింటెండెంట్ అయిన అనతికాలంలోనే ప్రసవాలలో రాష్ట్రంలోనే రికార్డు సృష్టించి ఉత్తమ ఆసుపత్రిగా రాష్ట్రస్థాయి అవార్డును ముఖ్యమంత్రి చేతులమీదుగా అందుకున్నారు. ప్రస్తుతం ఈనెల 17న 150 పడకల ఆసుపత్రిగా ప్రారంభోత్సవానికి ఉరకలు పెడుతుంది. పనులు వేగవంతం అవుతున్నవి. రాష్ట్ర హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, వైద్యారోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, రాష్ట్ర ఆర్‌అండ్‌బీ మంత్రి అయ్యన్నపాత్రుడు తదితర ప్రముఖులు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇక్కడ ఇంకా నర్సింగ్ కళాశాల, టీచింగ్ స్టాఫ్, అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రిలో మూడుఫ్లోర్ టైల్స్‌తోనూ, వెస్టన్, ఇండియన్ టాయిలెట్స్, నూతన పరుపులు, మంచాలు, ఐవీ స్టాండ్లు ఇతర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఐసీయు యూనిట్, ఆరోగ్యశ్రీ మేల్, ఫీమెల్ వార్డులతో పాటు బ్లడ్‌స్టోరేజ్ యూనిట్, ఆపరేషన్ థియేటర్లు, రిమోట్ మంచాలు, అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణం మొత్తాన్ని డీఈ నాయుడు, కాంట్రాక్టర్ సురేంద్ర, సూపర్‌వైజర్ శామ్యేల్ తదితరులు దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వేరొక జిల్లా నుంచి ప్రత్యేకంగా మొక్కలను తెచ్చి నాటడానికి సన్నాహాలు చేస్తున్నారు. మూడు ఫ్లోర్‌లకు సంబందించి రెండు లిఫ్టలను వేర్వేరుగా అందుబాటులోకి తేనున్నారు. ఒక కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిలా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని తీర్చిదిద్దడంలో పాలకులు చేస్తున్న కృషి అభినందించక తప్పదని పలువురు అంటున్నారు.



ప్రస్తుతం 150 పడకలు ఆసుపత్రిగా రూపుదిద్దుకుంటున్న దృశ్యం

# ఖరీఫ్ వరి నాట్లు ప్రారంభం



పరవాడ:ఖరీఫ్ సిజనకు సంబందించిన వరి నాట్లు ప్రారంభమైయి. కలపాక పంచాయితీ పరిది పెద స్వయంభువరంలో రైతులు వరినాట్లు వేస్తున్నారు.ఒక పక్క నుంచి నారు తీయడం మరో పక్క నుంచి వేయడం చేస్తున్నారు. పక్కనే వున్న సాగు నీరు చేరువులో నుంచి నీరుని మళ్ళించికుని చేస్తున్నారు. ఈ ఎడాది వర్షాభావ పరిస్దితులు నెలకోవడంవలన అంతంతమాత్రమే వరి నాట్లు పడుతున్నాయి. ప్రస్తుతం మండల వ్యాప్తంగా చూసుకుంటే సుమారు ఇరవై నుంచి యాభై హైక్టర్లు లోపే నాట్లు వేసారు. వర్షాలు పడితే తప్ప పూర్తి స్థాయిలో నాట్లు వేసే అవకాశం లేదు అని చెపుతున్నారు.

## మృతిని కుటుంబానికి పరిహారం అందజేత



పరవాడ: సెనరిన్ పార్మ పరిశ్రమంలో పని చేస్తున్న వ్యక్తి ఇటీవల కంపెనీ బయట ఆనోరోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసిందే.వ్యక్తి మృతికిపరిశ్రమకు సంబందము లేకపోయినప్పటికీ పరిశ్రమంలో పనిచేస్తున్న కారణంగా మానవత దృక్పధంతోకంపెని యాజ మాన్యం ముందుకు వచ్చి మృతుని కుటుం బానికి జూన్ 28వ తేదిన పెద్దల సమక్షంలో 5లక్షలయాభై వేలు రూపాయిలు ఇవ్వటానికి అంగికరించారు.దీంట్లో భాగంగా శనివారం పరిశ్రమంలో జిల్లా ప్రాధేశిక సభ్యులు పైల జగన్నాదరావు, ఆహర భద్రత సలహా మండల సభ్యులు పైల సన్యాశిరాజు, మాజి సర్పంచ్ పైల రామరావు,పరిశ్రమ హెచ్.ఆర్. అధికారి భాష్కర్ చేతులు మీదగా 5లక్షల చెక్కును ది.గోపి భార్యకు అందజేసారు.

# మెగా ఆటో షో ద్వారా వాహనప్రియులకు వెసులుబాటు

## 'సాక్షి' అన్ని రంగాల ఎక్స్‌పోలు నిర్వహించాలి

## మెగా ఆటో షోను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖ సిటీ : నగరంలోని ఎంవిపి కాలనీ, ఉడా గ్రౌండ్స్ వేదికగా ప్రముఖ దినపత్రిక సాక్షి మెగా ఆటో షోను రెండు రోజుల ప్రదర్శన నిమిత్తం శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. నగరంలోని ఉన్న ప్రముఖ ఆటో మొబైల్ సంస్థల యాజమాన్యాల సహకారంతో ఈ మెగా షోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆటో షోలో ఏర్పాటు చేసిన వివిధ ఆటోమొబైల్ కంపెనీల స్టాల్స్‌ను సందర్శించి వాహనాల పని తీరును, ప్రత్యేకతలను ఆయా సంస్థల నిపుణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కొన్ని రకాల కార్లను టెస్ట్ డ్రైవ్ చేసి ఆ సంస్థల యాజమాన్యాలను అభినందించారు. అనంతరం కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాక్షి దిన పత్రిక ఏర్పాటు చేసిన ఈ మెగా ఆటోషోను ప్రారంభించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అన్ని ఆటో మొబైల్ కంపెనీల కార్లను వివిధ మోడళ్లకు సంబంధించి ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఆటోషో వలన వాహన ప్రియులకు ఎన్నో వెసులుబాట్లు కలిగి ఉన్నాయని, ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సాక్షి రీజనల్ మేనేజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్లు, బైక్‌లు, స్కూటర్లు, ఆటోలు కొనాలనుకుంటున్న వాహన ప్రియులకు విశాఖ వేదికగా సాక్షి అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. మునుపెన్నడూ లేన విధంగా ఒకే వేదికపై ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీల వాహనాలను ప్రదర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ మెగా ఆటో షో ప్రదర్శనలో కంటిపూడి నిషాన్, శ్రీ శ్రీనివాస యమహా, వరుణ్ మోటార్స్, నెక్సా వరుణ్ మోటార్స్, లక్ష్మీ హుండాయ్, జయభేరి మారుతి, నెక్సా జయభేరి, రినాల్ట్ వైజాగ్, శివశంకర్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓక్స్ వేగన్, మ్యాంగో హుందాయ్, వరుణ్ బజాజ్, శ్రీ శివశంకర హీరో, ఓలివ్ టివిఎస్, ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్, హెూండా, లీలా కృష్ణ టయోట, సింగం సుజుకీ, శ్రీ స్టార్ ఫోర్డ్, విష్ణు హెూండా, మహవీర్ గ్రూప్స్ ( స్కోడా), ఆంధ్రా బ్యాంక్, ఈవెంట్ పార్టనర్‌గా వి టీమ్ వీరుమామా ఈ ఆటో ప్రదర్శనకు సహకరించిన అన్ని కంపెనీల డీలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆటో షో సందర్శకుల కొరకు ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఎం.వి.ఆర్ షాపింగ్ మాల్ వారు ఫిల్ అండ్ డ్రాప్ కాంటెస్ట్ గిఫ్ట్ కూపన్ ప్రతీ గంటకు ఒకసారి అందిస్తున్నారని అరుణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాస్, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్‌తో పాటు వివిధ ఆటో మొబైల్ కంపెనీల జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, సిబ్బంది, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు.

### ఆటోషో వినియోగదారులకు శ్రీ శ్రీనివాస యమహా బంపర్ ఆఫర్లు

ఈ మెగా ఆటోషోలో పాల్గొన్న వాహన ప్రియులు తమకు నచ్చిన ఏ కంపెనీ వాహనం బుక్ చేసుకున్న వారికైనా బంపర్ డ్రాలో శ్రీ శ్రీనివాస యమహా అందిస్తున్న యమహా ఫ్యాసినో స్కూటర్ గెలుపొందే అవకాశాన్ని కలిగించారు. శ్రీ శ్రీనివాస యమహాలో స్కూటర్ కొనుగోలు చేసుకున్న వారికి ఇన్సూరెన్స్ ఉచితంతో పాటు మొదటి పది మంది స్కూటర్ కొనుగోలు దారులకు యాక్సెసరీస్ ఉచితంగా అందచేస్తున్నామని శ్రీనివాస యమహా యాజమాన్యం ఈ ప్రకటనలో తెలియజేశారు.



ఆటోషోలో మోటారు బైక్‌ను టెస్ట్ డ్రైవ్ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్





కారు యొక్క లోపలి భాగాల ప్రత్యేకతలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

# మత్స్యకారులకు జిఎస్‌పిసి పరిహారం

## మంత్రి మల్లాడి

యానాం : గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ కార్యకలాపాల వలన నష్టపోయిన మత్స్యకారులకు పరిహారం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించిందని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఢిల్లీలోని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని, జిఎస్‌పిసి, ఓఎన్‌జిసి అధికారులతోను, పుదుచ్చేరి ఎంపీ రాధాకృష్ణన్, అమలాపురం ఎంపీ పందుల రవీంద్రబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు, జెడ్‌పిటిసి నాగిడి నాగేశ్వరరావుతో కలిసి మత్స్యకారులకు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వవలసిన పరిహారం విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఏపీకి 12 కోట్లు, యానాంకు 3 కోట్లు నిధులు విడుదల చేయవలసి ఉందన్నారు. గతంలో గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ సముద్రంలో ప్రాజెక్టు పనులు చేసేటప్పుడు 28 నెలలకు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించారని, దీనిలో భాగంగా ఏపీకి ఆరు నెలలు, యానాంకు ఐదున్నర నెలలకు పరిహారం చెల్లించారన్నారు. మిగిలిన నెలలకు పరిహారం చెల్లించాలని కోరామని ఈ పరిహారం చెల్లింపులో జాప్యం జరగడంతో ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీంతో సెప్టెంబర్ మొదటి వారంలో పరిహారం చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులిచ్చిందన్నారు.

ఈ విషయంపై ఆదివారం సావిత్రి నగర్‌లో 2 గంటలకు సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో జిఎస్‌పిసి పరిహారం వివరాలను వెల్లడిస్తామన్నారు.

ఈ సమావేశానికి అమలాపురం ఎంపీ, ముమ్మిడివరం ఎమ్మెల్యే అన్ని గ్రామాల ప్రజలు విచ్చేస్తున్నారన్నారు.

# ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవాక్ సమావేశం

రావులపాలెం : రావులపాలెం పోస్టాఫీసు నందు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సమావేశం కొత్తపేట బ్రాంచి అధ్యక్షులు కాయల సింహాద్రి అధ్యక్షతన అమలాపురం డివిజనల్ కార్యదర్శి జి.వి.వి. సత్యనారాయణమూర్తి, జి. మల్లేశ్వరరావు, ఎ.ఎస్.ఎస్.వి. శ్రీనివాస్, కె. లక్ష్మణమూర్తి, పి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర సంఘ కోశాధికారి వి.వి. రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 16 న జరగబోవు రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును యధావిధిగా అమలు చేయాలని కోరారు.

# వాడపల్లి వెంకన్న అన్నదానానికి రూ.50,116/- లు విరాళం



రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. తెల్లవారుఝామున స్వామి వార్కి నీరాజన మంత్రపుష్పం అర్చన, అభిషేకం, సుప్రభాత సేవ వంటి కార్యక్రమాలతో స్వామివార్ని మేలు కొలిపారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తూర్పు, పశ్చిమగోదావరి నుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ఏడు శనివారముల వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 10 గంటల నుండి ఆలయం వెనుక అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి గొలుగూరి సూర్యనారాయణరెడ్డి దంపతులు శనివారం అన్నదానం నిమిత్తం రూ.50,116/- లు విరాళం ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు లకు అందజేసారు. ఈ సందర్భముగా వీరిని చైర్మన్, ఈఓ ధర్మకర్తల మండలి సభ్యులు అభినందించారు.

# తుంగభద్ర జలాల విడుదలకు సహకరించండి



కర్నూలు : కర్నూలు నగరం తాగునీటి గండం నుంచి బయట పడేందుకు అవసరమైన చర్యలను అధికారులు చేపట్టారు. తుంగభద్ర జలాశయం నుంచి కేసీ నీటివాటాలో కొంత నీటిని తీసుకొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వస్తున్నాయి. ఈమేరకు కలెక్టరు సత్యనారాయణ ఆధ్వ ర్యంలో జలవనరులశాఖ ఎస్ఈ ఎస్.చంద్రశేఖర్‌రావు, నగరపాలక సంస్థ కమిషనరు హరినాథరెడ్డి తదితరులు బళ్లారిలో ఆ జిల్లా కలెక్టరు రాంప్రసాద్ మనోహర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర జలాశయం నుంచి నీటి విడుదలపై చర్చించారు. కర్నూలు నగరంతోపాటు జిల్లా పశ్చిమ ప్రాంతాల్లోని తాగునీటి సమస్యను జిల్లా కలెక్టరు ఆయనకు వివరించారు. కాల్వకు విడుదల చేసిన నీరు జిల్లా సరిహద్దు వరకు చేరేలా చర్యలు తీసు కోవాలని, ఇండెంట్ ప్రకారం విడుదల చేసేవిధంగా బోర్డుతో సమన్వయం చేయాలని కోరి నట్లు ఎస్ఈ చంద్ర శేఖర్‌రావు తెలిపారు. బళ్లారి కలెక్టరు స్పందించి కాల్వపై గస్తీ ఏర్పాటు చేస్తామని, జలచౌర్యం జరగ కుండా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారన్నారు. నీటి విడుదలపై ఈనెల 13న బెంగళూరులో జరిగే ఉన్నతస్థాయి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని, ఎప్పటి నుంచి ఎంతనీరు విడుదల చేసేది బోర్డు వెల్లడిస్తుందని బళ్లారి కలెక్టరు తెలియజేశా రన్నారు.

# కనబడుట లేదు

ఆలమూరు :- మండల పరిధి నవాబుపేట గ్రామానికి చెందిన చిక్కిరెడ్డి శ్రీనివాసు (42 సం॥లు) శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఫోనురాగా బయటకు సైకిలుపై వెళ్ళి కోళ్ళ ఫారం వద్ద సైకిలు వదిలివేసి వెళ్ళినట్లు, తిరిగి ఇంటికి రానట్లు చుట్టు ప్రక్కల వాకబు చేసినా ఆచూకీ తెలియలేదని అతని తమ్ముడు చిక్కిరెడ్డి వీరన్న శనివారం సాయంత్రం 4 గంటలకు ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు ఎస్.ఐ. పి.దొరరాజు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# వివేకానందలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## గోపికలు, శ్రీకృష్ణుడు వేషధారణలతో అలరించిన చిన్నారులు



కాకినాడ : జగ్గంపేటలోని శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికలు వేషధారణలతో ఎంతో ఆకర్షణీయంగా నిలిచారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉట్టు కొట్టు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో నిలిచి ఉట్టి కొట్టిన విధానం పలువురిని ఆకర్షించింది. కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



శ్రీకృష్ణ, గోపికల వేషదారణలో విద్యార్థులు

రావులపాలెం : స్థానిక సిద్దార్థ స్కూలులో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు డైరెక్టర్ ముల్లారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. డైరెక్టరు ముల్లారావు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జననం, జీవిత విశేషాలు, శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను గురించి విద్యార్దులకు వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేసారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు, గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మంచిపేరు తెచ్చుకోండి

కర్నూలు : క్రమశిక్షణతో మెలుగుతూ ప్రజలకు సేవచేసి పోలీసు శాఖకు, వ్యక్తిగతంగా మంచిపేరు తెచ్చుకోవాలని ఎస్పీ గోపీనాథ్‌జెట్టి అన్నారు. తిరుపతి, కడప జిల్లా, గుంటూరు జిల్లాలకు సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపిక కర్నూలు మండలం దిన్నెదేవరపాడులోని పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణకు వచ్చిన 172 మంది అభ్యర్థులతో సమావేశం అయ్యారు.

# హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు ఘన స్వాగతం



బాలకృష్ణకు స్వాగతం పలుకుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

రావులపాలెం : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జిల్లా పర్యటనలో భాగంగా లక్ష్మీనరసింహస్వామి గుడి ప్రారంభోత్సవానికి వెళ్ళుచున్న సందర్భముగా స్థానిక జానికమ్మరావి వద్ద ఆయన అభిమానులు స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఆయన్ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు గజమాలలో పూలవర్షం కురిపించారు. ఈకార్యక్రమంలో తాడేపల్లి విజయ భాస్కర్, గంటా సుబ్బారావు, నాగచంద్ర, కొడమంచిలి రాజు, టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.17 కోట్లతో పర్యాటక అభివృద్ధి పనులు

విజయవాడ : నాగార్జున సాగర్ అనుపు ప్రాంతంలోని పురావస్తు శాఖకు చెందిన 104 ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్ పర్యటక శాఖ అభివృద్ధి పనులను రూ.17 కోట్లతో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యటక శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా అన్నారు. ఏపీ టూరిజం అధికారులు, పురావస్తుశాఖ అమరావతి, సూపరింటెండెంట్ టి.జయలక్ష్మి, ఏపీ టూరిజం కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా తదితర ఉన్నతాధికారులు అనుపు ప్రాంతాన్ని పరిశీలించారు.

హైదరాబాద్‌లోని గోల్కొండ, వరంగల్ కోటలో ఏర్పాటు చేసిన విధంగా అనుపులోని క్రీడా ప్రాంగణంలో సౌండ్ సిస్టమ్ ద్వారా బౌద్ధ చారిత్రక విశేషాలను పర్యటకులకు తెలిపేలా సన్నాహాలు చేసేందుకు ప్రణాళిక రచించినట్లు తెలిపారు.

అనుపులో జెట్టీ పాయింట్ ఏర్పాటు చేసి స్పీడ్ బోట్లను ప్రవేశపెట్టి పర్యటకులను ఆకర్షించేందుకు అనువుగా ఉంటుందని నివేదిక రూపొందించినట్లు చెప్పారు.

# మొండివైఖరిని విడనాడి పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి



ఆలమూరు :- చంద్రబాబు నాయుడు మొండి వైఖరిని విడనాడి ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, కాపులను బి.సి.లలో చేరుస్తానని యిచ్చిన హామీని నెరవేర్చాలని ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం కోరింది.

కాపులకు యిచ్చిన హామీని నెరవేర్చాలని, గత నెల 26వ తారీఖు నుండి తాము అనేక రకాలుగా నిరసనలు, ర్యాలీలు చేస్తున్నామని చంద్రబాబు నాయుడు మా ప్రభుత్వం మా ఆకలి కేకలను పట్టించుకోకుండా కాపు సహనాన్ని పరీక్షించి, తప్పు కేసులు బనాయిస్తున్నారని, దీనికి నిరసనగా శనివారం శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్థానిక వంగవీటి మోహనరంగా విగ్రహం దగ్గర నోటికి నల్ల రిబ్బను కట్టుకుని మౌన ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గ్రామ అధ్యక్షుడు చల్లా సత్యనారాయణ (నానాజీ), కార్యదర్శి ఎలుగుబంట్ల సాయిబాబు, కొప్పినీడి శ్రీనివాసు, చల్లా వెంకటేశ్వరరావు, చల్లా పెరుమాళ్లు, పెద్దిరెడ్డి సత్తిబాబు, చల్లా భూషణం, పురుషోత్తం వీర్రాజు, గంధం చంద్రరావు, సత్తిబాబు, పాండు, నాని తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ప్రతీ నెలా సరఫరా చేస్తాం



యానాం : పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి వైఖరి వలన బియ్యం సరఫరాలో ఇప్పటి వరకు జాప్యం జరుగుతోందని, ఇక నుండి ప్రతీ నెలా రేషన్ బియ్యం 20 కేజీలు ప్రజలకు సరఫరా చేస్తామని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. శనివారం సాయంత్రం మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రేషన్ కార్డు దారులకు బియ్యం ఇవ్వాలని, గత ప్రభుత్వాల నిర్ణయాలను కొనసాగిస్తుందని వీటిని వ్యతిరేకిస్తూ గవర్నర్ పసుపు రేషన్‌కార్డుదారులకు ఇవ్వకూడదని గవర్నర్ నిర్ణయం తీసుకుందన్నారు. దీనిని ప్రభుత్వం వ్యతిరేకిస్తోందన్నారు. గ్రూప్-2 ఉద్యోగులకు, ఉన్నత కుటుంబాలకు వచ్చే నెలలో గ్రీన్ కార్డు జారీ చేస్తామని వారికి ప్రభుత్వ పథకాలు ఏమీ అందవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పుదుచ్చేరిలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తుందని అన్నారు. గవర్నర్ ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకుంటూ ఉండడం వలన ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రజల మీద గవర్నర్‌కు సరియైన అవగాహన లేకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగా ఢిల్లీలోని బిజెపి పార్టీ కిరణ్ బేడీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడంతో ఘోర పరాజయం చవిచూశారన్నారు. దీనికి ఢిల్లీ ప్రజలు కిరణ్ బేడీ వైఖరి వలననే ఓడించారన్నారు. ప్రస్తుతం పుదుచ్చేరి గవర్నర్‌గా వచ్చి ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. దీని వలన బిజెపికి మైనస్ అన్నారు. కిరణ్ బేడి వైఖరి వలన ఇద్దరు అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారని, వారి సస్పెన్షన్ ఇప్పటి వరకు తొలగించలేకపోయారన్నారు. ప్రస్తుతం నామినేట్ ఎమ్మెల్యేల వ్యవహారంలో కూడా తప్పిదాలకు పాల్పడ్డారన్నారు. సెంటెక్ ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపులో కూడా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పౌర విమానయాన శాఖ ద్వారా పుదుచ్చేరి నుండి హైదరాబాద్, విజయవాడలకు ఈ నెల 16 నుండి విమానాలు తిరిగే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్నారన్నారు. గవర్నర్‌ను ఆహ్వానించలేదన్నారు. విమానయాన ప్రారంభంలో కూడా అవినీతి జరిగిందంటూ వీటిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఇలా అనేక కార్యక్రమాలకు ఆధారం లేకుండా పనులు నిలిపివేస్తోందని ధ్వజమెత్తారు. ఈమె గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి 14 నెలలు ఉన్నప్పటికీ పుదుచ్చేరిలో చేసిందేమీ లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు ఏమీ తీసుకురాలేకపోయారన్నారు. ఆమె పేపర్లు, టీవీలు, వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో రావడానికే చూసుకుంటోం దన్నారు. ప్రచారం కోసం పాకులాడుతోందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా ఉన్న యానాం ప్రజలు తరువాత అన్ని ప్రాంతాల ప్రజలకు సేవలందిస్తానన్నారు. దీంట్లో ఎటువంటి దాపరికం లేదన్నారు. గత 10 నెలల నుండి ప్రభుత్వ స్కీంలు ఎస్సీలకు, ఎల్‌కేజీ నుండి పీజీ వరకు స్పెషల్ కాంపొండ్ పథకం అమలును అడ్డుకుంటోందన్నారు. మునిసిపాలిటీ, పంచాయితీలకు 7వ వేతన సంఘ సిపార్సులు అమలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను భర్తీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రబుత్వం తీసుకున్న కరెన్సీ మార్పు, జీఎస్‌టి వలన పుదుచ్చేరి తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన ప్రతీ అభివృద్ధి పనులకు నిధుల విడుదలకు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు.

# నందలో మలేరియా మరణాలు లేవు

## - జాయింట్ కలెక్టర్-2 నాగేశ్వర రావు



విజయనగరం : మక్కువ మండలం నంద గ్రామంలో ఐదుగురు వ్యక్తులు మలేరియా జ్వరాలతో మృతి చెందినట్లు కొన్ని మీడియా ఛానళ్లలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వర్ రావు శనివారం నంద గ్రామాన్ని సందర్శించారు. మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబంలో మృతి చెందిన వారి గురించి తెలుసుకున్నారు. బిడ్డిక రాజారావు అనే వ్యక్తి కొంతకాలంగా గుండెపోటు కు సంబంధించి చికిత్స పొందుతూ కొద్దిరోజుల క్రితం ఇంటికి చేరుకున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయనకు ఎలాంటి జ్వరం లేదని కుటుంబసభ్యులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ఈయనకు ఉబ్బసం వ్యాధి కూడా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. బిడ్డిక సోమయ్య అనే వ్యక్తి ఫిట్స్ వ్యాధికి గురై మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మరణించే ముందు రోజు రాత్రి జ్వరం వచ్చిందని మరుసటి రోజు ఆసుపత్రికి తీసుకువెళ్లే లోపల మృతి చెందారని వారు జె.సి.కి వివరించారు.

సీదరపు బంగారయ్య అనే 67 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారని ఆయనకు మలేరియా జ్వరం లేదని వారు వివరించారు. మచ్చ సత్తిరాజు అనే వ్యక్తి కడుపునొప్పితో బాధపడుతున్నారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఎనిమిది నెలల బాలిక మృతికి కారణాలు కూడా తెలుసుకున్నారు. గ్రామంలో మృతి చెందిన వ్యక్తులంతా వేర్వేరు అనారోగ్య కారణాలతో మృతిచెందారని, మలేరియా కారణంగా ఒక్కరూ ఈ గ్రామంలో మృతి చెందలేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తామన్నారు.

# చిత్రభాను

## లై, జానకీ నాయక, నేనే రాజు....
### మొదటి రోజు కలెక్షన్లు ఎలాఉన్నాయంటే...

రానా-నేనే రాజు-నేనే మంత్రి, నితిన్-లై, బెల్లంకొండ శ్రీనివాస్-జయ జానకి నాయక చిత్రాలు ఒకే రోజు రిలీజ్ అయ్యాయి. అయితే ఈ చిత్రాలపై మొదటి నుంచి విపరీతమైన క్రేజ్ పెంచుతూ ఆడియన్స్ ని తెగ ఇంప్రెస్ చేస్తూ వచ్చారు. నిన్న మొన్నటి వరకు హీరో రానా ఎన్ని రకాలుగా ప్రమోషన్ చేయాలో అన్ని రకాలుగానూ ట్రై చేసారు. అంతెందుకు ఇప్పుడు బుల్లి తెర ప్రేక్షకులను కట్టి పడేస్తున్న 'బిగ్ బాస్ ' షో లో కూడా సందడి చేశాడు, ఇక బోయపాటి శ్రీనివాస్ తెరకెక్కించిన జయ జానకి నాయక చిత్రం కోసం ఏకంగా శ్రీనివాస్, రకుల్, కేథరిన్ ఎన్నో చానల్స్ లో చిట్ చాట్ చేస్తూ కనిపించారు. నితిన్ నటించిన 'లై' చిత్రానికైతే త్రివిక్రమ్, టాలీవుడ్ ప్రముఖులు తెగ మెచ్చుకుంటూ ప్రమోట్ చేశారు. ఈ చిత్రాల్లో నటించిన హీరోలు తమ చిత్రాలపై ఎంతో నమ్మకాన్ని కూడా పెంచుకున్నారు. ఇక లై, జయ జానకి చిత్రాలు హిట్ అయినా 45 నుంచి 50 కోట్ల వసూళ్లు సాధిస్తేనే బయ్యర్స్ ప్రాఫిట్ జోన్ కు వస్తారని అంచనా వేస్తున్నారు. ఇక ఈ క్రమంలో ఈ మూడు సినిమాల మొదటి రోజు కలెక్షన్లు ఎలా ఉన్నాయి అని పరిశీలిస్తే...

బోయపాటి శ్రీనివాస్- బెల్లంకొండ శ్రీనివాస్ కాంబినేషన్ లో విడుదలైన సినిమా జయ జానకీ నాయక. ఎక్కువ స్క్రీన్ లు దొరక్కపోయినా, మంచి కలెక్షన్లు సాధించింది. నైజాం 90 లక్షలు, సీడెడ్ 55, నెల్లూరు 19, గుంటూరు 49, క ృష? 16, వెస్ట్ 28, ఈస్ట్ 24, ఉత్తరాంధ్ర 45 లక్షలు.

నితిన్ - హను రాఘవపూడి కాంబినేషన్ లో 14 రీల్స్ సంస్థ నిర్మించిన చిత్రం లై. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్ల వివరాలు ఇలా వున్నాయి. నైజాం 81 లక్షలు, సీడెడ్ 42, నెల్లూరు 6, గుంటూరు 17, క ృషా? 17, వెస్ట్ 11, ఈస్ట్ 21, ఉత్తరాంధ్ర 33 లక్షలు.

మిగిలిన వారి కన్నా బెటర్ గా ఎక్కువ సంఖ్యలో థియేటర్లు సాధించి తన కొడుకు రానా సినిమాను విడుదల చేయించగలిగారు. దాంతో తొలి రోజు మంచి ఫలితాలే నమోదు





చేసింది. కలెక్షన్ల వివరాలు ఇలా వున్నాయి. నైజాం 122 లక్షలు, సీడెడ్ 65 లక్షలు, నెల్లూరు 9 లక్షలు, గుంటూరు 24 లక్షలు, క ృష? 28 లక్షలు, పశ్చిమ 20 లక్షలు, ఈస్ట్ .35 లక్షలు, ఉత్తరాంధ్ర 68 లక్షలు.

## పైసా వసూల్ ఆడియో తేదీ ఖరారు

సినిమా ప్రారంభోత్సవం రోజున విడుదల తేదీ ప్రకటించడం ఇటీవల తెలుగు చలనచిత్ర పరిశ్రమలో జరుగుతున్నదే. అయితే... ముందు ప్రకటించిన విడుదల తేదీ కంటే ఓ నెల రోజుల ముందే రాబోతున్నది మాత్రం 'పైసా వసూల్' చిత్రమే. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ముందు చెప్పిన తేదీ కంటే నెల రోజుల ముందు విడుదల కానున్న సినిమాగా 'పైసా వసూల్' చరిత్ర స ృష్టించడానికి సిద్ధమైంది. నందమూరి బాలకృష్ణ స్పీడు, దర్శకుడు పూరి జగన్నాథ్ సూపర్ క్లారిటీ, భవ్య క్రియేషన్స్ ప్రొడక్షన్ వేల్యూస్ వల్లే ఇది సాధ్యమవుతోంది. బాలకృష్ణ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ నిర్మించిన సినిమా 'పైసా వసూల్'. సెప్టెంబర్ 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ నెల 17న ఖమ్మంలో అభిమానుల సమక్షంలో జరగనున్న భారీ వేడుకలో 'పైసా వసూల్' పాటలను విడుదల చేయనున్నారు. ఈ వేడుకకు హీరో బాలకృష్ణ, దర్శకుడు పూరి జగన్నాథ్, నిర్మాత వి. ఆనందప్రసాద్‌లు హైదరాబాద్ నుంచి ఖమ్మంకు హెలికాప్టర్‌లో వెళ్లనున్నారు. అదే రోజున సినిమా ట్రైలర్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా స్టంపర్ రికార్డులు స ృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మాత వి. ఆనందప్రసాద్ మాట్లాడుతూ- "నందమూరి బాలకృష్ణ గారితో సినిమా చేసినందుకు ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. అదీ పూరి జగన్నాథ్‌గారి దర్శకత్వంలో 'పైసా వసూల్' వంటి సినిమా చేసినందుకు మరింత ఆనందంగా ఉంది. స్టంపర్‌కు వస్తోన్న స్పందనను బట్టి నందమూరి అభిమానులు, ప్రేక్షకులు సినిమా కోసం ఎంతగా ఎదురు చూస్తున్నారో చెప్పొచ్చు.

## చైతన్య సమంతల పెళ్లి కార్డు రెడీ



అంతా అనుకున్నట్టుగానే నాగచైతన్య సమంత వివాహం అక్టోబర్ లోనే ఫిక్స్ అయింది. అక్టోబర్ ఆరున మా పెళ్లి అంటూ నాగచైతన్య ప్రకటించేశాడు. జియో ఫిలిం ఫేర్ అవార్డులకు హాజరైన చైతూ అక్కడ ఓ ఇంటర్వ్యూ లో ఈ విషయం చెప్పాడు. చైతూ సమంత ల నిశ్చితార్థం జనవరి లో జరిగిన సంగతి తెలిసిందే. వీరి పెళ్లి ఎలా జరగబోతుందో..వీరి వెడ్డింగ్ కార్డు ఎలా ఉంటుందో అని అందరూ ఆత ృతగా ఎదురుచూస్తున్నారు. అక్టోబర్ 6, 7 తేదీల్లో వీళ్ల వివాహం జరగనుంది. సమంత పెళ్లి బట్టలను ప్రముఖ డిజైనర్ క్రిషా బజాజ్ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక సమంత పెళ్లి చీర గురించి ఒక ఆసక్తికరమైన సంగతి తెలిసిందే. అదేంటంటే సామ్ పెళ్లిరోజు కట్టుకోబోయే చీర చైతు అమ్మమ్మది అట, అంటే ప్రముఖ నిర్మాత డి. రామానాయుడు భార్య రాజేశ్వరిది. ఈ చీరను క్రిషా తనదైన స్టయిల్ లో మార్పులు చేస్తూ చీరపై బంగారు జరీ అంచు సొగసులు అద్దుతూ డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దగ్గుపాటి కుటుంబాలకు చెందిన అలనాటి చీరను సమంత కోసం ఇస్తున్నారు. అంటే వారి సంప్రదాయానికి విలువిస్తున్నటు తెలుస్తుంది. అలానే పెళ్లి నగలు కూడా ఓ ప్రముఖ జ్యూవెలరీ సంస్థ డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. నగలు డైమండ్స్, కుందన్స్ తో తయారవుతున్నట్టు తెలుస్తుంది. సో చైతు సామ్ ల పెళ్లిలో రిచ్ నెస్ తో జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి సామ్ పెళ్లి చీర చూడాలంటే.. ఆక్టోబర్ వరకు వేచి చూడాల్సిందే. మొత్తానికి వీళ్లిద్దరి పెళ్లి శుభలేఖ సిద్ధం చేసారు ఇరు ఫ్యామిలీ పెద్దలు. గోవాలోని డబ్ల్యూ హోటల్ లో చైతన్య-శామ్ ల పెళ్లి జరగనుంది. క్రిస్టియన్ హిందూ సంప్రదాయాల్లో 2 రోజుల పాటు ఈ పెళ్లి జరగనుంది. ప్రీ-వెడ్డింగ్ వేడుకను కూడా ఈ 2 రోజుల్లోనే పూర్తిచేయాలని నిర?యించారు.






## కాజల్ అగర్వాల్ హిందీలో కూడా

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ పోలీసాఫీసర్‌గా నెగటివ్ టచ్‌తో దుమ్మురేపిన చిత్రం టెంపర్. ఇప్పుడు ఈ సినిమా బాలీవుడ్‌లో రీమేక్ కాబోతుంది. బీటౌన్ యాక్షన్ అండ్ కామెడీ మూవీస్ స్పెషలిస్ట్ రోహిత్ శెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. తాజాగా ఈ రీమేక్ మూవీలో రణ్ వీర్ సింగ్‌ను హీరోగా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని తనే వెల్లడించాడు. 'టెంపర్' హిందీ రీమేక్ గురించి చాన్నాళ్లుగా డిస్కషన్స్ నడుస్తున్నాయి. కానీ సినిమా అయితే ఖరారవ్వలేదు. ఎట్టకేలకు 'టెంపర్' హిందీ రీమేక్ ఓకే అయింది. అనుకున్న కాంబినేషన్లోనే ఈ సినిమా తెరకెక్కనుంది. పెద్దగా బ్యాగ్రౌండ్ లేకుండా బాలీవుడ్లోకి అడుగుపెట్టి.. వరుస హిట్లతో స్టార్ ఇమేజ్ సంపాదించిన రణ్వీర్ సింగ్ 'టెంపర్' హిందీ రీమేక్‌లో హీరోగా నటించనున్నాడు. యాక్షన్-కామెడీ ఎంటర్టైనర్లు తీయడంలో దిట్ట అయిన రోహిత్ శెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం రణ్వీర్.. సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వంలో 'పద్మావతి' చేస్తున్నాడు. బాలీవుడ్‌లో ఇప్పటి యంగ్ హీరోస్‌లో అగ్రపథాన దూసుకుపోతు న్నాడు రణ్ వీర్ సింగ్. ప్రస్తుతం రణ్ వీర్ సంజయ్ లీలా భన్సాలీ 'పద్మావతి', జోయా అక్తర్ 'గల్లీ బోయ్స్' చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటి తర్వాత ఈ రీమేక్ మూవీ ఆరంభం కానుంది. ప్రస్తుతం 'గోల్ మాల్ ఎగెయిన్'తో బిజీగా ఉన్న రోహిత్ శెట్టి త్వరలో 'టెంపర్' రీమేక్ ప్రి-ప్రొడక్షన్ వర్క్ మొదలుపెట్టనున్నాడట.



## రోబో 2.0 తెలుగు ఎంతకుకొన్నారో తెలుసా...???

రజనీకాంత్ చివరి సినిమా 'కబాలి'ని తెలుగులో దాదాపు రూ.32 కోట్లకు అమ్మారు. ఆ సినిమా ఫ్లాప్ అయినప్పటికీ ఆ ప్రభావం '2.0' మీద ఏమీ పడలేదు. ఎందుకంటే దీని మీద ఉన్న అంచనాలే వేరు. ఇది శంకర్ సినిమా ఆయె. అందులోనూ 'రోబో' తెలుగులో ఎంత పెద్ద హిట్టయిందో తెలిసిందే. '2.0' మీద అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇది కూడా 'బాహుబలి: ది కంక్లూజన్' తరహాలోనే ప్రకంపనలు స ృష్టిస్తుందని.. అనూహ్యమైన వసూళ్లు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. కబాలి సినిమా తెలుగు హక్కుల కోసం భారీగా ఖర్చుపెట్టారు ఇక్కడి ప్రముఖులు. కానీ టాలీవుడ్ లో ఆ సినిమా ఫ్లాప్ వెంచర్. అంతకంటే ముందొచ్చిన లింగా తెలుగు రైట్స్ ను కూడా ఫ్యాన్సీ రేటుకు దక్కించుకున్నారు.కానీ ఆ మూవీ రిజల్ట్ కూడా సున్నా. రజనీకాంత్ త్రీడీ సినిమా విక్రమసింహ విషయంలో కూడా ఇదే జరిగింది. ఇన్ని ఎదురు దెబ్బలు, జీవిత కాలానికి సరిపడ అనుభవాలు ఉన్నప్పటికీ.. మరోసారి రజనీకాంత్ సినిమాపై వేలం వెర్రి కనిపిస్తోంది. ఏమో గుర్రం ఎగరావచ్చు అనే టైపులో రజనీకాంత్ సినిమా బ్లాక్ బస్టర్ కావొచ్చంటూ లేటెస్ట్ మూవీ 2.0పై రికార్డు స్థాయిలో బెట్టింగ్ సాగుతోంది. ఈ సినిమా తెలుగు రైట్స్ కోసం బిడ్డింగ్ 40కోట్ల రూపాయల నుంచి ప్రారంభం కాగా, తాజాగా ఆ లెక్క 60 కోట్ల రూపాయలకు చేరింది. 'బాహుబలి: ది కంక్లూజన్' సినిమాను నైజాం ఏరియాలో డిస్ట్రిబ్యూట్ చేసిన సంస్థే శంకర్-రజనీకాంత్‌ల మాగ్నమ్ ఓపస్ '2.0'ను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయబోతుండటం విశేషం. విడుదలకు ఆరు నెలల ముందే '2.0' తెలుగు హక్కుల డీల్ పూర్తయింది. సునీల్ నారంగ్ నేత ృత్వంలోని గ్లోబల్ సినిమాస్ భాగస్వామ్యంతో తెలుగులో '2.0'ను విడుదల చేయబోతున్నట్లు ఈ చిత్ర నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' ప్రకటించింది. భారీ ధరకు '2.0'ను అమ్మినట్లు లైకా అధినేత రాజు మహాలింగం ట్విట్టర్లో వెల్లడించాడు. ఆ రేటు ఎంతన్నది మాత్రం వెల్లడించలేదు. ఐతే ఈ డీల్ రూ.60 కోట్ల దాకా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.



# పెద్దల సభలో ఘోర పరాభవం..?



పాట్నా : జనతా దళ్ (యునైటెడ్) సీనియర్ నేత శరద్ పవార్ ప్రభ కొడి కట్టిందా? వేరుకుంపటి తప్పదా? శనివారంనాటి పరిణామంతో శరద్ యాదవ్‌తో అమీతుమీకే జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ యాదవ్ నిశ్చితాభిప్రాయంతో ఉన్నట్టు స్పష్టమైన సంకేతాలు వెలువడ్డాయి. జేడీయూ తీసుకున్న తాజా నిర్ణయంతో రాజ్యసభలో ఇంతవరకూ జేడీయూ పక్ష నేతగా ఉన్న శరద్ యాదవ్ ఇకనుంచి వెనుక బెంచీల వైపు వెళ్లాల్సి ఉంటుంది. 'మహాకూటమి'కి ఉద్వాసన చెప్పి బీజేపీతో చేతులు కలిపిన నితీష్‌పై మొదట్నుంటీ బహిరంగంగానే శరద్ యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నేతలను నేరుగా కలుసుకునేందుకు శరద్ యాదవ్ సిద్ధమవుతుండటమూ జేడీయూ నాయకత్వానికి మింగుడు పడటం లేదు. ఈ క్రమంలో 'ఉంటే ఉండొచ్చు. వెళ్లాలనుకుంటే వెళ్లొచ్చు' అనే రీతిలో శరద్ యాదవ్ వైఖరిపై నితీష్ శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇది జరిగిన కొద్ది గంటల్లోనే రాజ్యసభలో జేడీయూ పక్ష నేత పదవి నుంచి శరద్ యాదవ్‌ను జేడీయూ సర్కార్ శనివారం తప్పించింది. ఆయన స్థానంలో రామచంద్ర ప్రసాద్ సింగ్‌ను నియమించింది. ఈ మేరకు పార్టీ నేతలు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడును కలిసి రాజ్యసభలో తమ పార్టీ నేతగా రామచంద్ర ప్రసాద్ సింగ్ నియమితులైనట్టు తెలిపారు. దీంతో రాజ్యసభలో శరద్ యాదవ్ దూకుడుకు సొంత పార్టీనే కళ్లెం వేసినట్టయింది. నితీష్ సారథ్యంలోని జేడీయూ తీసుకున్న తాజా నిర్ణయంతో జేడీయూ పక్ష నేతగా గత కొన్నేళ్లుగా మొదటి సీట్లలో ఇతర విపక్ష పార్టీల అగ్రనేతలతో కూర్చుంటూ వచ్చిన శరద్ యాదవ్ వెనుక బెంచీలకు మళ్లాల్సి ఉంటుంది.

# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన లలిత్ మోడీ



న్యూఢిల్లీ : ఐపీఎల్ మాజీ చీఫ్ లలిత్ మోడీ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశారు. నాగ్‌పూర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి లలిత్ మోడీ రాజీనామా చేశారు. రాజీనామా 3 పేజీల లేఖను బీసీసీఐ ప్రతినిధి రాహుల్ జోహ్రికి పంపించినట్లు లలిత్ తెలిపారు. క్రికెట్‌కు పూర్తిస్థాయిలో గుడ్ బై చెబుతున్నట్లు లలిత్ ట్వీట్ చేశారు. తన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. నాగ్‌పూర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో లలిత్ సభ్యుడిగా ఉండడంతో రాజస్థాన్‌లో క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించకుండా బీసీసీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే.

బీసీసీఐ నుంచి రూ.100 కోట్ల నిధులు రావచ్చుని రాజస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారత సైన్యంలోకి రోబోలు!



దిల్లీ: కశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా భారత సైన్యం మరమనుషుల (రోబోలు) సహాయం తీసుకోనుందా? అంటే అవుననే అంటున్నాయి రక్షణ వర్గాలు. సైనికులకు కావాల్సిన ఆయుధ సామాగ్రిని చేరవేసేందుకు రిమోట్ ఆధారిత రోబోలను త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్లు సమాచారం. ఇప్పటికే 544 రోబోల తయారీకి భారత సైన్యం ప్రతిపాదనలు పంపగా, రక్షణ మంత్రిత్వశాఖ వాటికి ఆమోదం తెలిపింది. వాటి కృత్రిమ మేధస్సుపై ప్రయోగాలు ప్రారంభమవగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాక సైన్యానికి అప్పగించనున్నారు.

ఈ రోబోలు ఉగ్రవాద ఏరివేత చర్యల్లో భాగంగా సైన్యానికి విశేషంగా సహాయ పడగలవట. పరిసరాల పర్యవేక్షణతో పాటు ఉగ్రవాదులకు ప్రధాన స్థావరాలుగా ఉండే అడవులు, మారుమూల గ్రామాల్లో సైతం ఇవి ఆటంకం లేకుండా పనిచేయగలవని అంటున్నారు. కశ్మీర్‌లో భద్రతా బలగాలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యల్లో ప్రతికూల వాతావరణం ఒకటి. ఈ రోబోల ద్వారా ఇటువంటి పరిస్థితులను అధిగమించడంతో పాటు తక్కువ దూరాలకు ఆయుధ సామాగ్రిని తరలించవచ్చని ఆర్మీ భావిస్తోంది.

# చెలరేగిన భారత ఓపెనర్లు

## మిడిలార్డర్ తడబాటు

### కోహ్లీసేన 329/6



క్యాండీ: పల్లెకలె టెస్టు తొలి రోజు ఆధిపత్యం చేతులు మారింది. తొలి సెషన్‌లో టీమిండియా ఓపెనర్లు పరుగుల వరద పారించగా.. రెండో సెషన్‌లో శ్రీలంక బౌలర్లు అనూహ్యంగా పుంజుకున్నారు. చివరి సెషన్‌లో ప్రత్యర్థులు ఇద్దరూ నువ్వానేనా అన్నట్టు ఆడారు. దీంతో మూడో టెస్టు తొలి రోజు ఆట ముగిసే సరికి కోహ్లీసేన 329/6తో నిలిచింది. శిఖర్ ధవన్ శతకం, లోకేశ్ రాహుల్ అర్ధశతకాలతో రాణించారు. మొత్తానికి ఆతిథ్య జట్టు పట్టుదల ప్రదర్శించడంతో మ్యాచ్ రసవత్తరంగా సాగింది.

**ఆరంభం నుంచీ దూకుడు**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీసేనకు శుభారంభం లభించింది. ఓపెనర్లు శిఖర్ ధవన్ (119; 123 బంతుల్లో 17x4) శతకం, స్ట్రోక్ ప్లేయర్ లోకేశ్ రాహుల్ (85; 135 బంతుల్లో 8x4) అర్ధశతకంతో చెలరేగారు. తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. ఆరంభం నుంచే ఇద్దరూ నువ్వానేనా అన్నట్టు చక్కని షాట్లు బాదడంతో 55 బంతుల్లోనే 50 పరుగులొచ్చాయి. ఆ తర్వాత అదే ఒరవడి కొనసాగించి అర్ధశతకాలు సాధించడంతో లంచ్ సమయానికి టీమిండియా 134/0తో నిలిచింది.

**బౌలర్ల టర్న్**

లంచ్ తర్వాత శ్రీలంక బౌలర్లు అనూహ్యంగా విజృంభించారు. సహనంతో చక్కని లైండ్ అండ్ లెంగ్త్ బంతులు విసిరారు. దీంతో పుష్పకుమార్ వేసిన 39.3వ బంతికి రాహుల్ కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి శతకం చేజార్చుకున్నాడు. ఈ క్రమంలోనే శతకం బాది వూపుమీదున్న శిఖర్‌ను పుష్పకుమారే జట్టు స్కోరు 219 వద్ద పెవిలియన్ పంపించాడు. అక్కడికి మరో 10 పరుగులకే సిరీస్‌లో రెండు శతకాలతో జోరు మీదున్న చెతేశ్వర్ పుజారా (8)ను సందకన్ ఔట్ చేయడంతో రెండో సెషన్ ముగిసే సరికి టీమిండియా 235/3తో నిలిచింది.

**మూడో సెషన్ మిశ్రమం**

మూడో సెషన్‌లో సారథి విరాట్ కోహ్లీ (42; 84 బంతుల్లో 3x4), రహానె (17; 48 బంతుల్లో 1x4)తో కలిసి శ్రీలంక బౌలింగ్‌ను ఎదుర్కొనే ప్రయత్నం చేశాడు. నిలకడగా ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. అర్ధశతకానికి చేరువైన అతడిని ఓ చక్కని బంతికి సందకన్ పెవిలియన్ చేర్చాడు. అప్పుడు జట్టు స్కోరు 296/5. అంతకు ముందే రహానెను పుష్పకుమార్ ఔట్ చేశాడు. ఐతే రవిచంద్రన్ అశ్విన్ (31; 75 బంతుల్లో 1x4) కాస్త ఆచితూచి ఆడడంతో భారత్ 80.3వ ఓవర్‌లో 300 పరుగుల మైలురాయి దాటింది.

కొద్దిసేపటికే అశ్విన్‌ను ఫెర్నాండో పెవిలియన్ చేర్చాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 329/6తో నిలిచింది. వృద్ధిమాన్ సాహా (13 బ్యాటింగ్), హార్దిక్ పాండ్యా (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో పుష్పకుమార్ 3, సందకన్ 2 వికెట్లు తీశారు.

# మ్యాచ్ ఫిక్సింగ్ మమ్మల్ని ఓడించలేదు!

## ముత్తయ్య మురళీధరన్

న్యూఢిల్లీ : వన్డే ప్రపంచకప్-2011 ఫైనల్లో టీమిండియా చేతిలో శ్రీలంక ఓటమిపై ఆ జట్టు మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ చేసిన ఫిక్సింగ్ తరహా వ్యాఖ్యలను మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ కొట్టిపారేశాడు. ఆటగాళ్ల గాయాలు, మంచు, ఇతర కారణాల వల్లే తాము ఓటమి పాలయ్యామన్నాడు. ముంబయి వాంఖడే మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 274/6 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. ఛేదనలో గంభీర్, ధోనీ చెలరేగడంతో టీమిండియా విజయం సాధించింది.

**భయమే ఓడించింది**

రణతుంగ వ్యాఖ్యలను మురళీధరన్ తప్పుపట్టాడు. టోర్నీలో భారత్ అత్యుత్తమ జట్టు. మాది రెండో అత్యుత్తమం. ఫైనల్ గెలిచే అవకాశం మాకు ఉంది. కానీ రెండు సంఘటనలు జరిగాయి. సెమీస్‌లో నేను, ఏంజిలో మాథ్యూస్ గాయపడ్డాం. సెలెక్టర్లు చేసిన 3-4 మార్పులు రెగ్యులర్ జట్టులా అనిపించలేదు. లక్ష్యఛేదనకు సీనియర్ ఆటగాళ్లు, సెలెక్టర్లు భయపడ్డారు. తొలుత బ్యాటింగ్ చేయాలనుకున్నారు. నా అనుభవం మాత్రం టీమిండియా ఎంతటి లక్ష్యాన్నైనా ఛేదించగలిగేలా చూపింది. వాంఖడేలో మంచు ప్రభావం గురించి సంగక్కరతో చెప్పా. రిఫరీ పిచ్‌పై రసాయనాలు పిచికారీ చేయిస్తానని మాటిచ్చాడని దాంతో మంచు ప్రభావం ఉండకపోవచ్చన్నాడు. కానీ 15 ఓవర్లకే మంచు ముంచుకు రావడంతో మేమేమీ చేయలేకపోయాం. మ్యాచ్ ఫిక్సింగ్ వంటిదేమీ లేదు అని మురళీధరన్ వివరించాడు.

# పెద్ద నోట్ల రద్దు తర్వాత డబ్బు ఎక్కడ దాస్తున్నారో తెలుసా?



ముంబై : పెద్ద నోట్ల రద్దు వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) తెలిపింది. గృహస్తులు తమ వద్దనున్న సొమ్మును మ్యూచువల్ ఫండ్స్, ఇతర ఫైనాన్షియల్ సంస్థల్లోనూ, బంగారంపైనా పెట్టుబడి పెడుతున్నారని పేర్కొంది. దీనివల్ల ధరలు తగ్గుముఖం పట్టాయని తెలిపింది. రెండు అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైందని తెలిపింది.

రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసిన తర్వాత బ్యాంకులలో డిపాజిట్లు పెరిగినట్లు ఒక అధ్యయనంలో వెల్లడైనట్లు ఆర్బీఐ తెలిపింది. ఫలితంగా వడ్డీ రేట్లు తగ్గినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలవైపు చూశారని, మ్యూచువల్ ఫండ్ స్కీములు, జీవిత బీమా పాలసీలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టారని పేర్కొంది. ఈ సంస్థల బ్యాలెన్స్ షీట్ 2016-17లో 14.5 శాతం పెరిగిందని తెలిపింది.

జీఎస్‌టీ, రియల్ ఎస్టేట్, బినామీ లావాదేవీలు వంటివాటికి సంబంధించిన కొత్త చట్టాలు ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధీకరణకు దోహదపడుతున్నట్లు ఆర్బీఐ తెలిపింది. దీంతో ఆర్థిక ఒప్పందాల్లో మార్పు సుస్థిరమవుతుందని పేర్కొంది.

రెండో అధ్యయనంలో బ్యాంకుల నుంచి డిపాజిట్లు కేపిటల్ మార్కెట్లకు మళ్ళుతున్న తీరు వెల్లడైందని ఆర్బీఐ తెలిపింది. మ్యూచువల్ ఫండ్ల నిర్వహణ నిధులు 2017 మార్చి చివరికి రూ.17.5 లక్షల కోట్లకు చేరినట్లు పేర్కొంది. 2017 జూలై చివరికి రూ.20 లక్షల కోట్లకు పెరిగిందని వివరించింది.

ఈ అధ్యయన నివేదికలను ఆర్బీఐ ఉన్నతాధికారులు రూపొందించారు. వీటిని ఆర్బీఐ వెబ్‌సైట్లో శుక్రవారం ప్రచురించారు. అయితే ఈ నివేదికలలో పేర్కొన్న అంశాలను ఆర్బీఐ అభిప్రాయాలుగా భావించరాదని తెలిపింది.

# నేటి యువత ఉన్నత ప్రమాణాలు గల విద్యను అభ్యసించాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: నేటి యువత ఉన్నత ప్రమానాలు కల్గిన విద్యను అభ్యసించిన నాడే దేశ ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో జరిగిన అంతర్జాతీయ యువజనోత్సవాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పై విధంగా అన్నారు. మానవ వనరుల అభివృద్ధి నేటి యువత చేతుల్లో ఉందని, నేటి యువత సంక్షేమం కోసమై ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నేటి యువతకు క్రమశిక్షణ, మంచి విద్య, సేవాగుణం అవసరమని ఆనాడే వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన భవిష్యత్తు అలవడుతుందన్నారు. సమాజంలో శాంతిస్థాపనలో యువతే కీలకపాత్ర పోషించాలని, సమాజంలో శాంతి నెలకొనాలని, యువత పెడత్రోవ పట్టకుండా, వారిలోనే వారు శాంతి గురించి చర్చించాలన్నాఉ. నేడు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనలో యువత పాత్రపై చర్చ జరుగుతోందని జిల్లా కలెక్టరు అన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను అవగాహనతో అనుభవించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

జాయింట్ కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ శాంతిదూతలుగా యువతను చూడాలనేదే అంతర్జాతీయ యువజన దినోత్సవపు ప్రధాన అంశమని, నేటి యువత ప్రతి మనిషిని గౌరవిస్తూ శాంతికాముకులు కావాలన్నారు. నేటి యువత హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకొంటూ విజ్ఞాన పరిధిని పెంచుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి యువజనోత్సవాన్ని ప్రారంభించారు. తదుపరి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. జిల్లా యువజన సంక్షేమ అధికారిణి డా.సిరి ప్రారంభోపన్యాసమివ్వగా, సాంఘిక సంక్షేమశాఖ డి.డి.రమణమూర్తి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి సత్యసాయి శ్రీనివాస్, ఆంధ్రాయూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ఎడి.పాల్, ఇపిఎస్.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.




యువజనోత్సవాల సందర్భంగా వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో ఉత్త ప్రదర్శన కనపరచిన విజేతలకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మెమోంటోలను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ రూపొందించిన రోర్టరును జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com